తెలుగు జాతీయ దినపత్రిక
ఎక్స్‌ప్రెస్

RTI EXPRESS
Right to News
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం వారి అనుమతులు కలిగిన RTI EXPRESS దినపత్రికకు
విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలోని అన్నీ జిల్లాలు, మండలాలు, పట్టణాలు, గ్రామాల నుండి
కేంద్ర ప్రభుత్వం అనుమతులు కలవు
✓ జర్నలిజంపై అసక్తి ఉండాలి
✓ సోషల్ మీడియా & వార్తలపై అవగాహన ఉండాలి
✓ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
✓ గుర్తింపు కార్డు & ప్రెస్ ఐడి అండజేయబడును
✓ శిక్షణ ఇవ్వబడును
✓ నిబద్ధత గల వారికి మంచి అవకాశాలు
కేంద్ర ప్రభుత్వం వారి అనుమతులు కలిగిన దినపత్రిక
PRESS
సంప్రదించండి
76688 86666
rtiexpress0@gmail.com
మా హామీ
★ నిజానికే మా ప్రాధాన్యం ★ నిరుపక్షమైన వార్తలే మా లక్ష్యం ★ ప్రజల హక్కుల కోసం మా కలం
ప్రజల హక్కు... మా లక్ష్యం • నిజం మా బలం

సంపుటి : 01 సంచిక : 282 ఎడిటర్: కొట్లపల్లి ఫౌజియా పేజిలు : 8, వెల రూ. 1, / బుధవారం - 14 - అక్టోబర్ - 2026

## దేశ ప్రజలంతా మాతో ఉన్నారు
### జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు




- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు చేశారు.
- అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, జంతర్‌మంతర్‌ను డినోటిఫై చేయడాన్ని ఖండించారు.

## ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ..
# కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!

- ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణపై సుప్రీంకోర్టు నోటీసులు
- కేంద్రం, ఎన్నికల సంఘం సమాధానాలు ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ నవంబర్ 2న జరిగే అవకాశం
- 2023 చట్టంలోని సెక్షన్ 16ను సవాల్ చేసిన ఏడీఆర్
- రక్షణ వల్ల జవాబుదారీతనం తగ్గుతుందని ఏడీఆర్ వాదన



ఢిల్లీ : ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయపరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) తన పిటిషన్‌లో పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. మిగతా..2లో

## ఉగ్రవాదంపై భారత్ వెనక్కి తగ్గదు
# వారికి ఆశ్రయం లేకుండా చూడాలి'

- ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.
- ఉగ్రవాదులకు ఎక్కడా ఆశ్రయం లేకుండా చూడాలని దేశాలకు పిలుపునిచ్చారు.




ఢిల్లీ : ఉగ్రవాదంపై పోరులో భారత్ ఎప్పుడూ వెనక్కి తగ్గదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని విధానాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. దీ×మీజుజ దేశాల్లో ఉగ్రవాదులకు ఆశ్రయం దొరకకుండా సభ్య దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను దాచడం, వారికి శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం వంటి కార్యకలాపాలకు ఈ ప్రాంతంలో ఎలాంటి అవకాశం ఉండకూడదని చెప్పారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన తొలి బిమ్‌స్టెక్ దేశాల హోంమంత్రుల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు.

## హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు
### రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్




- స్థానిక వెండర్ల ద్వారానే డీసీసీ పద్ధతిలో సరకులు అందించాలని సూచన
- దీనివల్ల చిరు వ్యాపారులకు మేలు, విద్యార్థులకు నాణ్యత అందుతుందని వెల్లడి
- కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ ఇచ్చారని తీవ్ర ఆరోపణ
- పాత విధానం తేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే
# నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

- ఢిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
- ఢిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో పీసీసీ అధ్యక్షుడితో కలిసి సమావేశమయ్యారు.
- ఢిల్లీలోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఢిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం పాల్గొన్నారు.

### రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మిగతా..2లో

## 20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ
### ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..



- ఉపాధి హామీ పథకం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక అందించింది.
- 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది.
- మంత్రి సీతక్క చొరవతో 20 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కింది.
- 20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..

హైదరాబాద్, అక్టోబర్ 13: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మిగతా..2లో

## నిన్న శ్రీవారిని దర్శించుకున్న 83 వేలకు పైగా భక్తులు



- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు
- తలనీలాలు సమర్పించుకున్న 31 వేల మంది భక్తులు
- తిరుమలలో సాధారణంగా భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 8 గంటలు

తిరుపతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. టైమ్ స్లాట్ టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లలో, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు మిగతా..2లో

## విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర: కిషన్ రెడ్డి




- కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ
- వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి

హైదరాబాద్: దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్‌లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. మిగతా..2లో

## ఏపీకి వర్ష సూచన..
### రానున్న మూడు రోజులు వానలు




- బంగాళాఖాతంలో ద్రోణి.. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు
- బంగాళాఖాతంలో ద్రోణి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం
- బుధవారం పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలకు అవకాశం
- పిడుగులు పడతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన

## సీట్ల సర్దుబాటుపై కసరత్తు
# వరుసగా కూటమి నేతల భేటీ

- కూటమిలో సీట్ల సర్దుబాటు పంచాయితీ తొలుత జనసేనతో ఆ తర్వాత బీజేపీతో చర్చలకు చంద్రబాబు సిద్ధమయ్యారు.
- ఈ క్రమంలో సీఎంతో పల్లా శ్రీనివాసరావు, మంత్రి రామానాయుడు సమావేశమయ్యారు.



అమరావతి : కూటమిలో సీట్ల సర్దుబాటు పంచాయితీని కొలిక్కి తేవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. జనసేన సీట్ల లెక్కలు తేల్చాక బీజేపీతో చర్చలకు వెళ్లాలని నిర్ణయించారు. కార్పొరేషన్లు, మునిసిపాలిటీల వారీగా సీట్ల పంపకాలపై కసరత్తు కీలక దశకు చేరింది. సీఎంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశమై సీట్ల సర్దుబాటు అంశంపై చర్చించారు. అనంతరం జనసేన నేతలతో చర్చించేందుకు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో భేటీ అయ్యారు. మిగతా..2లో

## స్థానిక సంస్థల్లో బీసీలకు
### 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం

- బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారంటూ వైసీపీపై మంత్రి విమర్శలు
- రిజర్వేషన్లతో పాటు పార్టీ టికెట్లతో 40 శాతం లక్ష్యం సాధిస్తామన్న కొల్లు రవీంద్ర
- బీసీ నాయకత్వానికి రక్షణగా త్వరలో బీసీ రక్షణ చట్టం
- గత ప్రభుత్వ నిర్ణయంతో 16,800 పదవులు కోల్పోయిన బీసీలు




అమరావతి: గత వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు కోత విధించి వారిని రాజకీయంగా అణచివేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం కల్పిస్తూ వారికి భరోసా ఇస్తోందని రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల నాయకత్వానికి తగిన రక్షణ కల్పించేలా త్వరలోనే 'బీసీ రక్షణ చట్టం' తీసుకురానున్నట్లు ఆయన కీలక ప్రకటన చేశారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా..2లో

ఆర్టీఐ
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగు దిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



మొదటి పేజి తరువాయి

## సీట్ల సర్దుబాటుపై కసరత్తు
# వరుసగా కూటమి నేతల భేటీ

ఈ సమావేశంలో జనసేన తరపున సమావేశంలో నాదెండ్ల మనోహర్, వంశీకృష్ణ యాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్ చర్చల్లో పాల్గొన్నారు. మరోవైపు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చంద్రబాబుతో భేటీ అయి తమ పార్టీకి కేటాయించాల్సిన సీట్లపై చర్చించారు. రాత్రి మరోసారి బీజేపీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారు. తొలుత జనసేనతో సీట్ల సర్దుబాటును కొలిక్కి తెచ్చి, ఆ తర్వాత బీజేపీతో చర్చలు జరపాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. రాత్రి 8 గంటలకు సీఎం నివాసంలో కూటమి నేతలు మరోసారి భేటీ కానున్నారు. ఈ చర్చల్లో ఏయే పార్టీకి ఎన్ని సీట్లు దక్కుతాయన్న దానితో పాటు, కీలక నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశముంది. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ, గెలుపు అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ సీట్ల పంపకాన్ని పూర్తి చేయడం ఇప్పుడు మూడు పార్టీల ముందు కీలక అంశంగా మారింది.

## నిన్న శ్రీవారిని దర్శించుకున్న 83 వేలకు పైగా భక్తులు

అన్నప్రసాదం, తాగునీరు, పాలను అందిస్తోంది. నిన్న మొత్తం 83,322 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 31,312 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే స్వామివారి హుండీ ఆదాయం రూ. 2.93 కోట్లుగా నమోదైంది.

## ఏపీకి వర్ష సూచన.. రానున్న మూడు రోజులు వానలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. బంగాళాఖాతంపై ఏర్పడిన ద్రోణితో పాటు ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు నమోదవుతాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, బుధవారం (అక్టోబర్ 14) పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వర్షం సమయంలో చెట్లు, భారీ హోర్డింగుల కింద నిలబడవద్దని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే రైతులు, కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే
# నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సామా రామ్మోహన్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారభించడంతోపాటు ఆయా నాయకులతో సమావేశమవుతూ తమ గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు.

### కార్యాచరణతో ముందుకెళ్లాలి

మంత్రులు, ఎమ్మెల్యేలతో గంటకు పైగా జరిగిన సమీక్ష సమావేశంలో పట్టభద్రుల ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని కరవు పరిస్థితులు, విద్యుత్తు కొరత లాంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎక్కడక్కడ తిప్పి కొట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న ఆరు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని, రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

## హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ
# టెండర్లు రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్

తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. "కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర: కిషన్ రెడ్డి

కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగం చేస్తూ దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షా, అజిత్ దోవల్‌ను లక్ష్యంగా చేసుకుని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు అనుకూలంగా తీర్పులు రాలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దె దిగమనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

# మానవీయ చదువులకు దూరంగా...

భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో కళలు, సాహిత్యం, సామాజిక శాస్త్రాలకు ఎనలేని మన్నన దక్కేది. విద్యావేత్తలు, మేధావులు, యువత దేశ చరిత్ర, గత వైభవం గురించి లోతుగా తెలుసుకునేవారు. ముఖ్యంగా స్వతంత్ర భారతంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ రంగాలు ఎలా ఉండాలనే చర్చలు జరిగేవి. వెరసి సామాజిక శాస్త్రాల అధ్యయనానికి విశేష ప్రాధాన్యం, గౌరవం ఏర్పడ్డాయి. కానీ, ఇప్పుడవి నామమాత్రమే అయ్యాయి. దాంతో మన చదువులు మానవీయ విలువలకు దూరమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యం లభించినప్పటికీ- సామాజిక, మానవీయ శాస్త్రాలకు డిమాండ్ మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా విదేశాంగ శాఖ, పరిపాలన, పోలీస్, సివిల్ సర్వీసుల్లో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు అందిరావడంతో ఉన్నతవిద్యలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి ప్రాధాన్యం ఏర్పడింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్దేశించిన అంశాల్లో చరిత్ర, రాజకీయశాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్రం, సామాజిక శాస్త్రం, మానవశాస్త్రం వంటి అంశాలను వృత్తివిద్యలను అభ్యసించినవారూ ఆప్షనల్స్‌గా ఎంచుకోవడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు విస్తరించడంతో సామాజిక శాస్త్రాల బోధకులకు విస్తృత అవకాశాలు లభించాయి. అంతేకాకుండా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాసేవల విస్తరణతో సామాజిక, మానవీయ శాస్త్రాలకు డిమాండ్ పెరుగుతూ వచ్చింది. ఇంకోవైపు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలసాఫికల్ రీసెర్చ్ వంటి సంస్థల స్థాపన, సామాజిక పరిశోధనలు ఊపందుకున్నాయి. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇవన్నీ కీలకంగా మారడంతో సామాజిక శాస్త్రాలకు మంచి ప్రాధాన్యం లభించింది.

సామాజిక శాస్త్రాలను విస్మరిస్తే...

దేశంలో 1990 దశకంలో వచ్చిన ఆర్థిక సంస్కరణల మూలాన ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఏర్పడింది. పారిశ్రామికీకరణ, ఐటీ రంగం విస్తరణతో ఇంజినీరింగ్, సాంకేతిక నిపుణుల అవసరం పెరిగింది. దాంతో పెద్దసంఖ్యలో ఇంజినీరింగ్, వృత్తివిద్యా కళాశాలలు పుట్టుకొచ్చాయి. అదే సమయంలో 'అవకాశాలు, సంపాదన కోసం చదువు' అనే ధోరణి ప్రబలడంతో సామాజిక శాస్త్రాలకు మునుపటి విలువ లేకుండా పోయింది. ఆధునికత మనిషికి అపారమైన సంపదనూ భౌతిక సుఖాలనూ అందించింది కానీ... సమాజంలో అసహనం పెరిగిపోతూ, మానవీయ విలువలు క్షీణిస్తూ వస్తున్నాయి. ఒకప్పుడు నైతికతకు ప్రతీకగా నిలిచిన దేశ రాజకీయ వ్యవస్థ నేడు నేరాలు, బంధుప్రీతి, లంచగొండితనం, అవినీతి, హింస, దిశారాహిత్యం, అసమర్థత, అపారదర్శకత వంటి జాడ్యాలతో కునారిల్లుతోంది. ఇవన్నీ దేశ ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచేవే. ఇలాంటి పరిస్థితుల్లో మహాత్మా గాంధీ, పండిట్ నెహ్రూ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, స్వామి వివేకానంద వంటి మహనీయుల తాత్విక, సామాజిక ఆలోచనలనూ, దార్శనికతను నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరముంది. ఇది సామాజిక శాస్త్రాల అధ్యయనంతోనే సాధ్యమవుతుంది. నేటి కాలానికి ఇంజినీరింగ్ పరిజ్ఞానం, సాంకేతికతలు చాలా అవసరం. అదే సమయంలో ప్రజల్లో సామాజిక స్పృహనూ, నైతిక విలువలనూ పెంచాల్సి ఉంది. భారతదేశం... విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం. ఇలాంటి సంక్లిష్ట సమాజంలో ప్రజలంతా కలిసిమెలిసి జీవించడానికి సామాజిక శాస్త్రాలు తోడ్పడగలవు. మానవ జీవనాన్ని అర్థవంతంగా, భద్రంగా మార్చగల విధివిధానాల రూపకల్పనకూ, సమర్థ పాలనకూ ఇవి దిశానిర్దేశం చేయగలవు.

# 20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..

మొదటి పేజి తరువాయి



ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం దసరా కానుక అందించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ ప్రయోజనం కల్పిస్తూ జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో దాదాపు 20 ఏళ్లుగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సర్వీసు, రిటైర్మెంట్‌కు సంబంధించిన నిబంధనల ప్రకారం కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీతో పాటు, పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు ప్రయోజనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భరోసా లభించనుంది. తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మంత్రి సీతక్కకు ఎఫ్‌టీఈ ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే గ్రాట్యుటీ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ డిమాండ్ నెరవేరడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతున్నామని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. దీర్ఘకాలం సేవలందించిన ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రాట్యుటీ మంజూరు నిర్ణయం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు ఎంతో ఊరటనివ్వనుంది. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమ 20 ఏళ్ల పోరాటానికి గుర్తింపుగా నిలుస్తుందని ఉద్యోగ సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో భరోసాను పెంచడంతో పాటు, భవిష్యత్తులో తమ కుటుంబాల ఆర్థిక భద్రతకు తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం: మంత్రి కొల్లు రవీంద్ర

మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. నాడు ఎన్టీ రామారావు.. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచారని వివరించారు. అయితే, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం, బీసీలు టీడీపీకి అండగా ఉన్నారనే అక్కసుతోనే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. కావాలనే తమ అనుయాయులతో కోర్టుల్లో కేసులు వేయించి, సరైన వాదనలు వినిపించకుండా బీసీలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 16,800 మంది బీసీలు చట్టబద్ధంగా దక్కాల్సిన పదవులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించారని, దీని కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. న్యాయస్థానాల పరిమితులకు లోబడి రిజర్వేషన్లు ఖరారు చేసినప్పటికీ, పార్టీల పరంగా బీసీలకు అత్యధిక సంఖ్యలో టికెట్లు కేటాయించడం ద్వారా మొత్తం ప్రాతినిధ్యం 40 శాతానికి పైగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు వంటి బీసీ అగ్రనేతలపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు, తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి వారి హత్యలకు కారణమై బీసీ నాయకత్వాన్ని అణచివేయాలని వైసీపీ ప్రయత్నించిందని మంత్రి ధ్వజమెత్తారు. ఇటువంటి దాడుల నుంచి బీసీ నేతలను సంరక్షించేందుకు నారా లోకేశ్ ఆధ్వర్యంలో బీసీ రక్షణ చట్టం ముసాయిదా సిద్ధమైందని, త్వరలోనే దానికి చట్టబద్ధత కల్పిస్తామని స్పష్టం చేశారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మత్స్యకారులకు వ్యతిరేకమైన జీవో 217 రద్దు, గీత, చేనేత



కార్మికులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో వారిని ఆదుకుంటున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, పెట్టుబడులను అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని, ప్రజలు వాటిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# దేశ ప్రజలంతా మాతో ఉన్నారు- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌పై పోరాటాన్ని మరింత ఉధృతం చేయటంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దృష్టి సారించారు. రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, జంతర్‌మంతర్‌ను డినోటిఫై చేయడాన్ని ఖండించారు. "దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియను నాశనం చేశారు. ధ్వంసమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే మా లక్ష్యం. జంతర్‌మంతర్‌ను డినోటిఫై చేయడాన్ని ఖండిస్తున్నాం. దేశ ప్రజలంతా మాతో ఉన్నారు. దేశ భవిష్యత్తు కోసమే మేము పోరాటం చేస్తున్నాం.



నిన్న జరిగిన నిరసనల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఓటు చోరీ వెనుక ఎవరు ఉన్నా శిక్ష అనుభవించాల్సిందే. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయి" అని రాహుల్‌గాంధీ అన్నారు. ఈ తేనీటి విందు భేటీకి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, శశిథరూర్, పవన్ ఖేడాతోపాటు ఆర్జేడీ నేతలు తేజస్వీ యాదవ్, మనోజ్ ఝా, జేఎంఎం నుంచి మహువా మాజీ, టీఎంసీ నేత మహువా మొయిత్రా, లెఫ్ట్ నేతలతోపాటు విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ భేటీలో జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌పై భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నారు. ఈ భేటీకి ముందు రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ ప్రజా ఉద్యమంలో ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయని చెప్పారు. తమ పోరాటం కొనసాగుతుందన్నారు. తేనీటి విందు తర్వాత మీడియాతో మాట్లాడనున్నట్లు తెలిపారు. ఆందోళనలన్నీ ఒక్కటే అని రాహుల్ పేర్కొన్నారు.

# ఉగ్రవాదంపై భారత్ వెనక్కి తగ్గదు- వారికి ఆశ్రయం లేకుండా చూడాలి'

మొదటి పేజి తరువాయి

సభ్య దేశాల మధ్య పరస్పర నమ్మకం, సహకారం ఉంటేనే ప్రాంతీయ భద్రతను మరింత బలోపేతం చేయగలమని తెలిపారు. ఒక దేశ భద్రతా వ్యవస్థ మరో దేశ భద్రతకు కూడా ఉపయోగపడేలా పనిచేయాలని సూచించారు. ఉగ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కోవడంలో అన్ని దేశాలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని చెప్పారు.

### ఉగ్రవాదులకు ఎక్కడా ఆశ్రయం ఉండకూడదు

ఉగ్రవాదులు ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లి దాక్కోవడం, అక్కడ స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, కొత్తవారిని నియమించుకోవడం, శిక్షణ ఇవ్వడం వంటి వాటిని అడ్డుకోవాలని అమిత్ షా అన్నారు. పొరుగు దేశాలపై దాడులకు ప్రణాళికలు వేయడం, వాటి కోసం వనరులను సమకూర్చుకోవడం వంటి చర్యలకు కూడా అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఉగ్రవాదం ఒక దేశానికే పరిమితమైన సమస్య కాదని, దాని ప్రభావం అనేక దేశాలపై ఉంటుందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. అందువల్ల ప్రతి దేశం తన భద్రతను మాత్రమే కాకుండా, ఇతర సభ్య దేశాల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉగ్రవాదులను, వారి సహాయకులను గుర్తించేందుకు సభ్య దేశాల మధ్య సమాచార మార్పిడి పెరగాలని అమిత్ షా చెప్పారు. ఉగ్రవాదుల వివరాలు, వారికి సహకరించే వ్యక్తులు, నేర ముఠాలు, వారి ఆర్థిక లావాదేవీలు, సరిహద్దులు దాటి జరిగే కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో పంచుకోవాలని సూచించారు. ఇప్పటికే ఉన్న సంబంధిత సంస్థల ద్వారా ఈ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం వల్ల ఉగ్రవాదంపై పోరును మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.

### నిధుల సరఫరాను అడ్డుకోవాలి

ఉగ్రవాదాన్ని అడ్డుకోవడంతోపాటు, దానికి అందుతున్న ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడం కూడా ముఖ్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే మార్గాలను గుర్తించి, వాటిని అడ్డుకోవాలని సభ్య దేశాలకు సూచించారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలపై కూడా కలిసి చర్యలు తీసుకోవాలని చెప్పారు. నేరాలకు పాల్పడిన వ్యక్తులను చట్టం ముందు నిలబెట్టేందుకు సభ్య దేశాలు పరస్పరం సహకరించుకోవాలని అన్నారు. ఆయా దేశాల చట్టాలు, కుదుర్చుకున్న ఒప్పందాలకు అనుగుణంగా న్యాయపరమైన సహాయం అందించుకోవడం, నిందితులను అప్పగించే విషయంలో సహకరించడం అవసరమని వివరించారు. ఇలాంటి చర్యల వల్ల నేరగాళ్లను పట్టుకోవడం సులభమవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరో పెద్ద సమస్యగా మారిందని అమిత్ షా చెప్పారు. ఈ అక్రమ రవాణాను ఒక్క దేశం మాత్రమే అడ్డుకోలేదని, అన్ని దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం ద్వారా వచ్చే డబ్బు నేర ముఠాలకు బలాన్ని ఇస్తోందని, అదే డబ్బును ఉగ్రవాద కార్యకలాపాలకు కూడా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల తయారీలో ఉపయోగించే రసాయనాలను అక్రమంగా మళ్లించడం, డార్క్ వెబ్ ద్వారా లావాదేవీలు జరపడం వంటి చర్యల వల్ల ఈ సమస్య మరింత



క్లిష్టంగా మారుతోందని చెప్పారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ఒక్కో దేశం విడివిడిగా ప్రయత్నించడం కాకుండా, మొత్తం ప్రాంతం ఒకటిగా భావించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగ్రవాదం, నేర ముఠాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు.టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్. బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లోని దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని పెంచడం ఈ కూటమి ప్రధాన లక్ష్యం. భారత్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్ ఈ కూటమిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలను కలిపే ఈ ప్రాంతంలో సుమారు 170 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇది ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతం. ఈ దేశాల ఉమ్మడి స్థూల దేశీయోత్పత్తి సుమారు 5 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ఈ నేపథ్యంలో తొలి బిమ్‌స్టెక్ హోంమంత్రుల సమావేశం ప్రాంతీయ భద్రతకు ప్రాధాన్యం ఇచ్చింది.

# ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.. కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!

మొదటి పేజి తరువాయి

తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది.

### అసలు వివాదం ఏంటి?

2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా లేదా ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది.

### ఏడీఆర్ అభ్యంతరాలేంటి?

సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్‌లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది.

### ఎన్నికల సంఘం అధికారాలపైనా మరో పిటిషన్

ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా



సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరపున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణాధికారాలు ఎన్నికల సంఘం అనే సంస్థకు ఉంటాయని పిటిషనర్ వాదించారు. ఈ అధికారాలను సీఈసీ ఒక్కరే వినియోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపైనా సుప్రీంకోర్టు స్పందన కోరింది.

### సీఈసీ నియామక చట్టంపైనా భేదాభిప్రాయం

2023 చట్టంలో సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. సెప్టెంబర్ 23న ఈ అంశంపై విచారణ జరిపిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడగా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఇందులో రాజ్యాంగపరమైన కీలక ప్రశ్నలు ఉన్నాయని పేర్కొని విస్తృత ధర్మాసనానికి పంపాలని సూచించారు. దీంతో ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా వద్దా అనే విషయాన్ని పరిశీలించేందుకు కేసు పత్రాలను సీజేఐ సూర్యకాంత్ ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తులు ఆదేశించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 2023 చట్టం ప్రకారం, నియామక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారు. అంతకుముందు, 2023 మార్చిలో అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఏర్పాటులో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలని పేర్కొంది. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన న్యాయపరమైన రక్షణ, వారి అధికారాల వినియోగం, నియామక విధానం వంటి అంశాలు ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. ఈ పిటిషన్లపై వెలువడే తీర్పులు ఎన్నికల సంఘం స్వతంత్రత, జవాబుదారీతనానికి సంబంధించిన చర్చలో కీలకంగా మారనున్నాయి.

RNI. APTEL/2018/76797
RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
ఆర్టీఐ తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్




# భారతరత్న డాక్టర్ బీఆర్ అంబెద్కర్, ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

అమిలినేని స్ఫూర్తితో పాఠశాలలో మౌలికవసతులు కల్పించిన వేముల గంగన్న కుటుంబం







**కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు అక్టోబర్ 14 :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం గుద్దిళ్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్ఫూర్తితో వేముల గంగన్న కుటుంబ సభ్యులు, వారి కుమార్తె శారద 6.00 లక్షల రూపాయల వ్యయంతో భవనాన్ని నిర్మించడమే కాకుండా మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభించారు.గుద్దిళ్ల గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వంత నిధులతో ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్, అనంతపురం కరువు జిల్లాకు ఆర్డీటీ సంస్థ తీసుకువచ్చి పేద ప్రజలకు విద్యా, వైద్యం, వ్యవసాయం, గృహనిర్మాణం, నీటికుంటలు నిర్మించి ఆదుకున్న ఆపద్భాంధవుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాల కోసం స్థానిక మండల, గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థుల సమక్షంలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..అనంతరం గ్రామానికి చెందిన గంగన్న అనే రైతు ఎద్దులు పిడుగు పాటుకు గురై చనిపోయాని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయనకు 10,000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు.

# లబ్ధి పొంది విమర్శలు చేయడం సరికాదు: వైసీపీ నేతలు



**తుగ్గలి, అక్టోబర్ 14 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) :** గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధుల సహకారంతో లబ్ధి పొంది, నేడు అదే పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని వైఎస్సార్సీపీ నాయకులు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు ప్రజల తీర్పుపై ఆధారపడి ఉంటాయని, రెచ్చగొట్టే ప్రకటనలు మానుకోవాలని సూచించారు. బుధవారం తుగ్గలి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు జగన్నాథ్ రెడ్డి, పులికొండ నాయక్, మాజీ సర్పంచులు రామచంద్రారెడ్డి, శభాష్ పురం హనుమంతు, సీనియర్ నాయకులు రాతన మోహన్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి తదితరులు మాట్లాడారు. గతంలో కొందరు తెదేపా నాయకులు పలువురు ప్రజాప్రతినిధుల హయాంలో కొందరు లబ్ధి పొందిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి, అభివృద్ధి అంశాలపై చర్చించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే







**కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు అక్టోబర్ 14 :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం మరిమాకులపల్లి గ్రామ టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న మారెమ్మ జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ నాయకులను గ్రామస్థులు ఘన స్వాగతం పలుకగా టీడీపీ నాయకులు నాగభూషణ, హనుమంతరాయుడు, మాజీ సర్పంచ్ ఈరన్న, తిప్పేస్వామి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి వారిచ్చిన ఆతీత్యాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.అనంతరం గుద్దిళ్ల గ్రామానికి చెందిన మాజీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గుద్దిళ్ల హరి(బరపనీడి శివరామకృష్ణ) తండ్రి స్వర్గస్థులయ్యారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

# తుగ్గలి ఎస్సైగా బాల నరసింహులు బాధ్యతలు



**తుగ్గలి, అక్టోబర్ 14 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) :** పోలీస్ శాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాల నరసింహులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కర్నూలు త్రీటౌన్ నుంచి తుగ్గలికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు తుగ్గలి ఎస్సైగా పనిచేసిన నరేష్ మద్దికేరకు, మద్దికేర ఎస్సైగా ఉన్న హరిత కర్నూలు త్రీటౌన్ కు బదిలీ అయ్యారు. ఇది సాధారణ బదిలీ ప్రక్రియలో భాగమని అధికారులు తెలిపారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల మేరకు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# రాంపురంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించిన ఎస్సై మల్లికార్జున





**తుగ్గలి, అక్టోబర్ 14 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి మండలం రాంపురం గ్రామంలో ఎస్సై మల్లికార్జున పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలతో మమేకమై శాంతిభద్రతల పరిస్థితి, సమస్యలు, ఎన్నికల సన్నద్ధతపై ఆరా తీశారు. గ్రామంలో ఉన్న పాత కక్షలు, రౌడీషీటర్లు, బైండోవర్ కేసులు, సమస్యాత్మక ప్రాంతాలపై వివరాలు సేకరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, యువత సహకరించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్తులు తమ సమస్యలను ఎస్సై దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

నిరుద్యోగ యువతకు 'ఆర్థిక క్రమశిక్షణ' ఎంతో అవసరం

వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో

విస్తృత అవగాహన కార్యక్రమాలు





**అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ, న్యూస్ ఎక్స్ప్రెస్ అక్టోబర్ 14 :** బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధే లక్ష్యంగా వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మండలంలోని చౌడుపల్లి, కొత్తపాలెం పంచాయతీల్లో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లినేని కీర్తి, డైరెక్టర్ సునీత ఆదేశాల మేరకు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సుబ్బారావు నేతృత్వంలో నిర్వహించారు. చౌడుపల్లి పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం బాల పంచాయతీ సభ్యులు చేసిన కృషి అందరినీ ఆకట్టుకుంది. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే సీజనల్ వ్యాధుల దృష్ట్యా వెంటనే వైద్య శిబిరం నిర్వహించాలని కోరుతూ బాల పంచాయతీ సభ్యులు తులసి, వంతల గాయత్రి తదితరులు పంచాయతీ కార్యదర్శి వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. పసిప్రాయంలోనే తమ గ్రామ సమస్యల పట్ల వారు చూపిన చొరవను అధికారులు, నిర్వాహకులు అభినందించారు. కొత్తపాలెం సచివాలయంలో మహిళా పోలీస్ స్వాతి అధ్యక్షతన 'బాల్యవివాహాల నిర్మూలన కమిటీ' సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, డ్రాప్అవుట్ పిల్లలను తిరిగి బడిలో చేర్పించడం, అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ స్కాలర్షిప్‌లు, మహిళల భద్రతకు 'శక్తి యాప్' వినియోగం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కోఆర్డినేటర్ సుబ్బారావు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను అరికట్టడంలో కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు. సమాచారం అందిన వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని, బాలల రక్షణ హెల్ప్‌లైన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయతీ పరిధిలో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలందరిపైనా ఉందని వెల్ఫేర్ అసిస్టెంట్ జానకి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతలో వృత్తి నైపుణ్యాలతో పాటు ఆర్థిక క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని ఎన్ఆర్ టెక్ హబ్ డైరెక్టర్ రమేష్ అన్నారు. వాసవ్య మహిళా మండలి కార్యాలయంలో కంప్యూటర్ శిక్షణ పొందిన 30 మంది యువతకు 'వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ'పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సంపాదనను సక్రమంగా వినియోగించుకోవడం, పొదుపు అలవాటు చేసుకోవడం, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ప్రణాళికలు వేసుకోవడం తదితర అంశాలపై కోఆర్డినేటర్ సుబ్బారావు యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో డిజిటల్ అసిస్టెంట్ మహేష్, వాసవ్య మహిళా మండలి కౌన్సిలర్ సంగీత కుమారి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు భారతి, అలేఖ్య, మంగ, పంతులమ్మ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో గుర్తింపుఓబీసీ హోదా సాధించడమే లక్ష్యం..

తూర్పు కాపు సంఘం ప్రెసిడెంట్ చంచాని ప్రసాద్

పోలవరం మండల తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం సాధారణ సమావేశం..

సంఘ అభివృద్ధి, జాతీయ స్థాయిలో గుర్తింపు , ఓబీసీ హోదా సాధన అంశాలపై చర్చ..





**పోలవరం అక్టోబర్ 14 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) :** పోలవరం మండలం పట్టిసీమలోని రివర్ ఇన్ గెస్ట్ హౌస్ నందు బుధవారం పోలవరం మండల తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం సాధారణ సమావేశం తూర్పు కాపు సంఘం ప్రెసిడెంట్ చంచాని రత్న ప్రసాద్ , వారడ సత్తిబాబు, సారిక రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ అభివృద్ధి, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం, ఓబీసీ హోదా సాధన తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, తూర్పు కాపు సామాజిక వర్గానికి జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడంతో పాటు, ఓబీసీ హోదా సాధించడమే మన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఓబీసీ హోదా విషయంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, వాటి పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని సూచించారు. ఓబీసీ హోదా సాధించడం ద్వారా మన భావితరాలకు విద్య, ఉద్యోగాలు, ఇతర అవకాశాల పరంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నందున, ఈ లక్ష్య సాధనకు ప్రతి సభ్యుడు బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు. అలాగే, తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించే ప్రతి సమావేశానికి కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరై, అక్కడ చర్చించే అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. సమావేశాల్లో తెలుసుకున్న విషయాలను ఇతర సభ్యులకు, సామాజిక వర్గ ప్రజలకు వివరించి, అందరిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు.కవి ెటీలో సభ్యులుగా కొనసాగాలనుకునే వారు సంఘ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఇప్పటికే కమిటీలో ఉన్న సభ్యులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సంఘ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మన ఐకమత్యమే మన బలం... ఓబీసీ హోదా సాధనే మన లక్ష్యం... భావితరాల భవిష్యత్తే మన బాధ్యత!ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, సంఘ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా సంఘానికి సంబంధించిన పలు ఇతర అంశాలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమానికి గూటాల గ్రామం నుండి చాపాని జీవన కుమార్ ,పులి ఆంజనేయస్వామి , పాలూరి అంజిబాబు, మజ్జి పవన్ కుమార్, తుంపెళ్ళి సతీష్ , అవిరి రాజు ,సారిక నరేష్,వరడి నరేంద్ర అవిరి ప్రసాద్, సారిక కామేష్, గేదెల హరీష్ కుమార్, పల్లి రాంబాబు, పతివాడ శ్రీనివాస్ , కెల్లా నాగేశ్వరరావ్, సందక బ్రదర్స్ , తదితరులు పాల్గొనడం జరిగినది.

# కంబదూరు వైసీపీ సీనియర్ నాయకుడు నారప్ప మృతి పట్ల తలారి రంగయ్య సంతాపం









**కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు అక్టోబర్ 14 :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల కేంద్రానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు నారప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణవార్త పట్ల మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే కంబదూరులోని నారప్ప. నివాసానికి చేరుకున్న తలారి రంగయ్య.. ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నారప్ప పార్టీ బలోపేతానికి చేసిన కృషిని, ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా రంగయ్య గుర్తుచేసుకున్నారు. నారప్ప మరణం పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. అనంతరం, నారప్ప కుటుంబ సభ్యులను తలారి రంగయ్య పరామర్శించి, వారిని ఓదార్చారు. నారప్ప కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా తోడుంటామని భరోసా ఇచ్చారు. నారప్ప ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని నారప్ప కి నివాళులర్పించారు

# పార్టీ సీనియర్ నాయకుడు మృతి...

నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు...







**కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు అక్టోబర్ 14 :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల కేంద్రానికి చెందిన లివైఎంస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారప్ప.అనారోగ్య కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న లికళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు.ఆయన భౌతిక దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సీనియర్ నాయకుడు నారప్ప మృతి పార్టీ తీరనిలోటు అని ఆయన చేసిన సేవలను కొనియాడుతు వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 54 సంవత్సరాలు రెవెన్యూ హక్కు కలిగిన బుజ్జిగాళ్ల సుంకన్న భూమికోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష 6వ రోజుకు చేరుకుంది.



**యాడికి మండలం (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )అక్టోబర్ 14 :** ఈరోజు యాడికి తహసిల్దార్ శిబిరం దగ్గరకు వచ్చి నా చేతుల్లో ఏం లేదు ఆర్డిఓ . దగ్గరకు వెళ్లి ఆయనని అడగండి అక్కడి నుంచి చేయమని ఒక లెటర్ తెచ్చుకుంటే నేను చేస్తాను అని తహసిల్దార్ చెప్పగా ఈ విషయంపై మా పై నాయకత్వాన్ని ఫోన్లో సంప్రదించగా వారు కూడా తహసీల్దార్ మాటకు గౌరవించి ఆర్డీవో దగ్గరికి వెళ్లి మాట్లాడండి అని చెప్పడం జరిగింది. కానీ దీక్షా శిబిరం యధావిధిగా కొనసాగించండి ఆర్డీవో గారు ఏం చెబుతారో దానిని బట్టి దీక్ష కొనసాగించాలని విరమించాలని మాకు అధిష్టానం సూచన ఇవ్వడం జరిగింది. కావున రేపటి నుండి రిలే నిరాహార దీక్ష యధావిధిగా కొనసాగుతుంది. ఈరోజు దీక్షలో పాల్గొన్నవారు యాడికి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ ఎం ఎస్ పి కన్వీనర్ గుర్రప్ప మాదిగ గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ ప్రధాన కార్యదర్శి జానకి రాముడు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు సూర్యుడు రామాంజనేయులు చిన్న రాముడు రామకృష్ణ లక్ష్మీనారాయణ బుజ్జిగాళ్ల సుంకన్న కుటుంబ సభ్యులు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి కట్టుబడి టికెట్ల సర్దుబాటు చేసుకోవాలి ..

పోలవరం టిడిపి ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు

ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి..శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**పోలవరం అక్టోబర్ 14 ( ఆర్టిఐ ఎక్స్ (ప్రెస్ న్యూస్) :** పోలవరం తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో పోలవరం నియోజవర్గ ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు అధ్యక్షతన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకట రమణ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని, టికెట్ల సర్దుబాటులో పరస్పర అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. నాయకుల మధ్య సమన్వయం, కార్యకర్తల ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని జగదీశ్వరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకట రమణ,శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఐ టి డి పి మండల అధ్యక్షులు కోడి శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, మాజీ సర్పంచ్ అల్లూ జగన్, ఎస్సీ సెల్ నియోజవర్గం ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు, మహిళా నాయకురాలు మడకం లక్ష్మి, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీనివాస్, నల్ల రాంబాబు, జల్లెపల్లి సుబ్బారావు, తెల్లం సూరి చంద్రం,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తుగ్గలి ఎస్ఐ నరేష్ కు ఘన సన్మానం




**తుగ్గలి, అక్టోబర్ 14 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) :** పోలీస్ శాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పి. నరేష్ మద్దికేరకు బదిలీ అయ్యారు. బదిలీ సందర్భంగా తుగ్గలి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. శాలువా, పూలమాలతో సత్కరించి, మెమెంటో అందజేశారు. తుగ్గలిలో విధులు నిర్వహించిన కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, స్థానిక సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన సేవలను సిబ్బంది, ప్రజలు కొనియాడారు. ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ తుగ్గలి ప్రజలు, పోలీస్ సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని, మద్దికేరలో కూడా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపాలిటీ 24 వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పించండి



**కుప్పం,/ అక్టోబర్ 14 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):** గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాను అని కుప్పం మున్సిపల్ డీకే పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జి ఉమా శంకర్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా బూత్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, పార్టీకి బూత్ స్థాయిలో మెజారిటీ సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. అంతేకాకుండా 5 సంవత్సరాల పాటు కుప్పం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అపారమైన అభిమానంతో, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను. విద్యావంతుడిగా, పార్టీ అనుభవం కలిగిన కార్యకర్తగా, కుప్పం మున్సిపాలిటీ 24వ వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి, వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిజాయితీగా కృషి చేస్తానని తెలిపారు. కావున నా 20 సంవత్సరాల పార్టీ సేవను, 15 సంవత్సరాల బూత్ ఇన్‌చార్జ్ అనుభవాన్ని, 5 సంవత్సరాల నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాధ్యతలను గుర్తించి, 24 వార్డు కౌన్సిలర్‌గా ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను, పార్టీ పెద్దలను, 24వ వార్డు ప్రజలను వినమ్రంగా కోరుకుంటున్నాను అని ఉమశంకర్ తెలిపారు.

## నార్పలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శంకుస్థాపన

**కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన**

**పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యురాలు**



**నార్పల:అక్టోబర్ 14 (ఆర్టీఐ ఎక్స్ (ప్రెస్) :** మండల కేంద్రమైన నార్పలలో బుధవారం నిర్వహించిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ముఖ్యఅతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్పల -- దుగుమర్రి రోడ్డులో రూ. 1.24 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధికి దూరమయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో నిధులు కేటాయించి పల్లెలను ప్రగతి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తలారి కుల్లాయప్ప, జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి రక్షణేది

చింతపల్లిలో పట్టు పరిశ్రమ స్థలంపై ఆక్రమణల కలకలం..రేకుల షెడ్డు ఏర్పాటు..ఐదు సెంట్లలో భవన నిర్మాణానికి పునాదులు!



**అల్లూరి జిల్లా చింతపల్లి, ఆర్టిఐ న్యూస్ ఎక్స్ప్రెస్ అక్టోబరు 14 :** ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారుల పర్యవేక్షణ ఏది? విలువైన పట్టు పరిశ్రమ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునేవారే లేరా? అన్న ప్రశ్నలు చింతపల్లిలో తలెత్తుతున్నాయి. పట్టు పరిశ్రమకు చెందిన స్థలంలో గుర్తుతెలియని వ్యక్తులు రేకుల షెడ్డు ఏర్పాటు చేయడంతోపాటు, దుకాణ సముదాయం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు సుమారు ఐదు సెంట్ల స్థలంలో భవన నిర్మాణాల కోసం పునాదుల గోతులు తవ్వడంతో ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన భూమి ప్రైవేటు నిర్మాణాలకు వేదికగా మారుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. చింతపల్లిలోని పట్టు పరిశ్రమ స్థలంలో రేకుల షెడ్డు నిర్మాణం, పునాదుల తవ్వకాలు చోటుచేసుకోవడంపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. దుకాణ సముదాయంతోపాటు భవనాలు నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, సదరు స్థలం ఎవరి ఆధీనంలో ఉంది? నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? భూమి హద్దులు ఎక్కడివరకు ఉన్నాయి? అన్న అంశాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, పట్టు పరిశ్రమ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నట్లు కనిపించడం పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఆక్రమణలకు ప్రారంభంలోనే అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మరింత విస్తరించే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి స్థలాన్ని పరిశీలించాలని, భూమి హక్కులు, నిర్మాణ అనుమతులపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఆక్రమణ జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టు పరిశ్రమకు చెందిన భూమిని పరిరక్షించడంతోపాటు, ఈ వ్యవహారంపై అధికారులు వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు ఆశిస్తున్నారు.

# నార్పల మండలంలో ఎన్నికల వేడి..

రిజర్వేషన్లు ఖరారు కావడంతో సమీకరణాల చర్చలు షురూ!

జడ్పీటీసీ 'అన్‌రిజర్వ్డ్ జనరల్'.. ఎంపీపీ స్థానం 'జనరల్ మహిళ'కు కేటాయింపు

టికెట్ల కోసం ఆశావాహుల వేట.. అధిష్టానం వద్దకు పైరవీలు




**నార్పల: అక్టోబర్ 14 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నార్పల మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మండల ఎంపీపీ స్థానం జనరల్ మహిళగా, జడ్పీటీసీ స్థానం అన్‌రిజర్వ్డ్ జనరల్ (ఓపెన్) గా రిజర్వేషన్లు ఖరారు కావడంతో మండల వ్యాప్తంగా ప్రధాన పార్టీలలో చర్చలు ఊపందుకున్నాయి. ఈ రెండు కీలక స్థానాలు ఓపెన్ కేటగిరీకి రావడంతో ఇరు ప్రధాన పార్టీలు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రిజర్వేషన్ల ప్రకటన వెలువడిన వెంటనే ఆశావాహులు రంగంలోకి దిగి, జిల్లా స్థాయి అగ్రనాయకుల ద్వారా అధిష్టానానికి తమ పేర్లను ప్రతిపాదించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరు ఆశావాహులైతే పార్టీ ఏదైనా పర్వాలేదు.. ఎన్నికల్లో ఎంతైనా ఖర్చు పెట్టడానికి సిద్ధం అంటూ మధ్యవర్తుల ద్వారా ఇరు ప్రధాన పార్టీల అగ్రనేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఎక్కడెక్కడ ఏ పార్టీ బలంగా ఉంది, ప్రత్యర్థిని ఢీకొట్టగల బలమైన అభ్యర్థులు ఎవరున్నారనే అంశాలపై నాయకులు బలాబలాలను బేరీజు వేసుకుంటున్నారు. కాగా, పార్టీలలో అంతర్గత వర్గపోరు ఉండడంతో ఇప్పటికే మధ్యవర్తుల ద్వారా రాజీ ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు సమాచారం. మండల వ్యాప్తంగా మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వాటి రిజర్వేషన్ల వివరాలు ఇలా ఖరారయ్యాయి. బండ్లపల్లి స్థానాన్ని ఎస్సీ మహిళకు, శోధనపల్లిని జనరల్ మహిళకు కేటాయించగా,బొందలవాడ మరియు కేసేపల్లి స్థానాలను జనరల్ (ఓపెన్) కు కేటాయించారు. అలాగే గడ్డం నాగేపల్లి,బి.పప్పూరు స్థానాలు ఎస్సీ జనరల్ గా, గంగనపల్లి స్థానం జనరల్ మహిళగా ఖరారయ్యాయి. దుగుమర్రి స్థానాన్ని బీసీ జనరల్ కు, వెంకటంపల్లి స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించగా, గూగూడు స్థానం జనరల్ కు,చామలూరు స్థానం జనరల్ మహిళకు దక్కాయి. ఇక నార్పల పరిధిలోని ఐదు స్థానాలను పరిశీలిస్తే.. నార్పల-1 బీసీ జనరల్ గా, నార్పల-2 బీసీ మహిళగా, నార్పల-3 మరియు నార్పల-4 స్థానాలు జనరల్ మహిళగా, నార్పల-5 స్థానం బీసీ జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ విధంగా రిజర్వేషన్లు వెలువడడంతో ఏ స్థానంలో ఎవరిని బరిలోకి దింపాలనే దానిపై పార్టీ పెద్దలు కసరత్తులు ముమ్మరం చేశారు. ఆయా పార్టీల నాయకులు వారి పరిధిలోని నివేదికలను సిద్ధం చేసి అధిష్టానానికి పంపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రిజర్వేషన్ల ప్రకటనతో నార్పల మండలంలో అప్పుడే ముందస్తు ఎన్నికల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది.

# నాయుడుపేట మున్సిపల్ పోరు.

ఉత్కంఠ రేపుతున్న సమీకరణాలు!

కూటమి తరపున రేసులో '786 రఫీ' సతీమణి షేక్ షకీరా

వైఎస్ఆర్సిపి వ్యూహాలేంటి




**నాయుడుపేట, అక్టోబర్ 14, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల రాజకీయం తిరుపతి జిల్లా, నాయుడుపేట పట్టణంలో రోజురోజుకూ అత్యంత ఉత్కంఠభరితంగా మారుతోంది. మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు తమదైన శైలిలో వ్యూహప్రతివ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ స్థానం 'జనరల్ మహిళ'కు కేటాయించడంతో రెండు పార్టీల నుంచీ బలమైన ఆశావాహులు రంగంలోకి దిగేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

కూటమిలో హాట్ టాపిక్‌గా మారిన రఫీ కుటుంబం!

ప్రస్తుత రాజకీయ సమీకరణాల ప్రకారం, తెలుగుదేశం పార్టీ తరపున ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, '786 స్వచ్ఛంద సేవా సంస్థ' వ్యవస్థాపకుడు షేక్ రఫీ తన సతీమణి షేక్ షకీరాను చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అభిమానిగా రాజకీయ ఆరంగేట్రం చేసిన షేక్ రఫీ, గతంలో నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్సిపిలో కీలక నేతగా వ్యవహరించారు. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరి, సూళ్లూరుపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయానికి అత్యంత బలంగా పనిచేశారు. పార్టీలో చురుగ్గా ఉంటూనే, ప్రత్యర్థులపై తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేయడంలో రఫీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. అంతేకాకుండా, తన '786 సంస్థ' ద్వారా పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి పట్టు సాధించారు. మైనారిటీ వర్గాల్లోనే కాకుండా, అన్ని వర్గాల యువతలోనూ రఫీకి బలమైన ఆదరణ కనిపిస్తోంది. స్థానిక సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ కుటుంబ ఆశీస్సులు కూడా షేక్ రఫీ కుటుంబానికి పుష్కలంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కూటమి అధికారంలో ఉండటం, చైర్మన్ రేసులో పలువురు ఆశావాహులు పోటీ పడుతున్నప్పటికీ, పార్టీ పెద్దలు రఫీ కుటుంబం వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**వైఎస్ఆర్సిపిలో అంతర్గత విభేదాలు.**

**సంజీవయ్య సమన్వయ యత్నాలు.**

మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి పావులు కదుపుతోంది. మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పార్టీ క్యాడర్‌ను కలుపుకొని, సమన్వయంతో ముందుకు సాగేలా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్సిపిలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన బలమైన నాయకులు ఉన్నప్పటికీ, వారి మధ్య ఉన్న అంతర్గత విభేదాలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయని టాక్ వినిపిస్తోంది. పట్టణంలో నెలకొన్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టి, కూటమికి గట్టి పోటీ ఇవ్వాలంటే వైఎస్ఆర్సిపి ఒక వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గంలో వివాదరహిత కుటుంబంగా, మంచి పేరున్న నాయుడుపేట పట్టణానికి చెందిన తమ్మిరెడ్డి జనార్దన్ రెడ్డి కుటుంబం నుండి వైఎస్ఆర్సిపి తరపున మున్సిపల్ చైర్మన్ రేసులోకి వస్తే రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. తమ్మిరెడ్డి కుటుంబానికి ఉన్న క్లీన్ ఇమేజ్ తోడైతే, అంతర్గత విభేదాలు సమసిపోయి వైఎస్ఆర్సిపి కూటమికి గట్టి పోటీ ఇచ్చే దిశగా దూసుకుపోయే అవకాశం లేకపోలేదు. మొత్తానికి, ఇటు సేవా కార్యక్రమాలు, యువత మద్దతు, ఎమ్మెల్యే ఆశీస్సులతో కూటమి తరపున షేక్ రఫీ కుటుంబం దూసుకుపోతుండగా, అటు అంతర్గత విభేదాలను అధిగమించి సరైన అభ్యర్థిని రంగంలోకి దించాలని వైఎస్ఆర్సిపి చూస్తోంది. రాబోయే రోజుల్లో నాయుడుపేట మున్సిపల్ రాజకీయం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# క్యాన్సర్‌తో అమెరికా ప్రయాణం రద్దు..

టికెట్ల రీఫండ్‌పై ఖతార్ ఎయిర్‌వేస్, ఈజ్‌మైట్రిప్‌కు కమిషన్ బిగ్ షాక్!




భవిష్యత్తులో ప్రయాణించేందుకు విమాన టికెట్లను ఉపయోగించుకునే అవకాశం కూడా కల్పించామని తెలిపింది. అయితే వైద్య పత్రాలు, ఈమెయిల్స్, ఎయిర్‌లైన్ రీఫండ్ విధానాన్ని కమిషన్ పరిశీలించింది. ప్రయాణానికి ముందు ప్రాణాంతక అనారోగ్యం ఉన్నట్లు వైద్య ధ్రువీకరణ పత్రాలతో నిరూపిస్తే, వైద్య.ప్రాణాంతక మెదడు క్యాన్సర్ కారణంగా అమెరికా ప్రయాణాన్ని రద్దు చేసుకున్న ఓ ప్రయాణికుడి కుటుంబానికి వినియోగదారుల కమిషన్ ఊరటనిచ్చింది. టికెట్ల రీఫండ్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్న ఫిర్యాదుపై ఖతార్ ఎయిర్‌వేస్, ఆన్‌లైన్ ట్రావెల్ సంస్థ ఈజ్‌మైట్రిప్ సంయుక్తంగా రూ.3,06,168 చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తంలో టికెట్ రీఫండ్, మానసిక వేదనకు పరిహారం, న్యాయపరమైన ఖర్చులు ఉన్నాయి.హైదరాబాద్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్-3 సెప్టెంబర్ 29, 2026న ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. కమిషన్ ఆదేశాల ప్రకారం.. టికెట్ రీఫండ్‌గా రూ.1,86,168పై ఏడాదికి 12 శాతం వడ్డీ చెల్లించాలి. మానసిక వేదన, అసౌకర్యానికి పరిహారంగా రూ.లక్ష, న్యాయపరమైన ఖర్చుల కింద మరో రూ.20 వేలు చెల్లించాలి. ఉత్తర్వులు అందిన 45 రోజుల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలని సంస్థలను కమిషన్ ఆదేశించింది.యమర్తి రఘురామ్, ఆయన భార్య శాల్ రేఖ యమర్తి 2024 ఆగస్టు 2న హైదరాబాద్ నుంచి అమెరికాలోని అట్లాంటాకు వెళ్లేందుకు ఈజ్‌మైట్రిప్ ద్వారా రిటర్న్ టికెట్లు బుక్ చేసుకున్నారు. అదే ఏడాది డిసెంబర్ 2న ప్రయాణం చేయాల్సి ఉంది. అయితే నవంబర్ 1న రఘురామ్‌కు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చాయి. వైద్య పరీక్షల్లో ఆయనకు మెదడులో కణితి ఉన్నట్లు గుర్తించారు. తదుపరి పరీక్షల్లో అది ప్రాణాంతక క్యాన్సర్ కణితి అని నిర్ధారణ అయింది.నవంబర్ 12న ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం ఆరు వారాల పాటు రేడియేషన్ చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ పరిస్థితుల్లో అమెరికా ప్రయాణం చేయడం సాధ్యం కాకపోవడంతో టికెట్లను రద్దు చేసి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రఘురామ్ కోరారు. తన వైద్య పరిస్థితిని వివరిస్తూ రఘురామ్ ఖతార్ ఎయిర్‌వేస్‌ను సంప్రదించారు. అయితే టికెట్లు ఈజ్‌మైట్రిప్ ద్వారా బుక్ చేసినందున ఆ సంస్థను సంప్రదించాలని ఎయిర్‌లైన్ సూచించింది. దీంతో ఆయన 2024 నవంబర్ 15న ఈజ్‌మైట్రిప్‌కు ఈమెయిల్ పంపారు. నవంబర్ 17న వైద్య పత్రాలను కూడా సమర్పించారు. అయితే వైద్య కారణాలతో టికెట్ రీఫండ్‌కు చేసిన అభ్యర్థనను ఆలస్యంగా సమర్పించారనే కారణంతో ఖతార్ ఎయిర్‌వేస్ తిరస్కరించినట్లు ఆయనకు సమాచారం అందింది. పలుమార్లు సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైద్యపరమైన మినహాయింపు లేకుండా టికెట్లు రద్దు చేస్తే సుమారు రూ.95 వేలు తిరిగి చెల్లిస్తామని ఈజ్‌మైట్రిప్ తెలిపినట్లు ఆరోపించారు. దీంతో రఘురామ్ న్యాయపరమైన నోటీసు పంపించి వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. అయితే కేసు విచారణలో ఉండగానే ఆయన మరణించారు. అనంతరం ఫిబ్రవరి 24న ఆయన పిల్లలు యమర్తి రేవంత్, యమర్తి రచనను న్యాయపరమైన వారసులుగా కేసును కొనసాగించేందుకు కమిషన్ అనుమతించింది. టికెట్లు తమ ద్వారా బుక్ చేయలేదని, రీఫండ్ ప్రక్రియను ఈజ్‌మైట్రిప్ నిర్వహించాల్సి ఉందని ఖతార్ ఎయిర్‌వేస్ వాదించింది.భవిష్యత్తులో ప్రయాణించేందుకు టికెట్లను ఉపయోగించుకునే అవకాశం కూడా కల్పించామని తెలిపింది. అయితే వైద్య పత్రాలు, ఈమెయిల్స్, ఎయిర్‌లైన్ రీఫండ్ విధానాన్ని కమిషన్ పరిశీలించింది. ప్రయాణానికి ముందు ప్రాణాంతక అనారోగ్యం ఉన్నట్లు వైద్య ధ్రువీకరణ పత్రాలతో నిరూపిస్తే, వైద్య కారణాలతో రీఫండ్ కోరేందుకు సంస్థ విధానంలో అవకాశం ఉందని గుర్తించింది. రఘురామ్ సమర్పించిన వైద్య పత్రాలు ఆయన అనారోగ్యం తీవ్రతను, ప్రయాణం చేయలేని పరిస్థితిని స్పష్టం చేస్తున్నాయని పేర్కొంది. అలాగే ఈజ్‌మైట్రిప్ వైద్య పత్రాలను ఖతార్ ఎయిర్‌వేస్‌కు పంపిన విషయాన్ని కూడా కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. రీఫండ్ అభ్యర్థనను సక్రమంగా పరిశీలించకుండా బాధ్యతను ఒకరిపై మరొకరు నెట్టివేయడాన్ని తప్పుబట్టింది. వైద్య అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రీఫండ్ అభ్యర్థనను తగిన విధంగా పరిష్కరించడంలో రెండు సంస్థలు విఫలమయ్యాయని కమిషన్ అభిప్రాయపడింది. ఈ వ్యవహారం సేవల్లో లోపంగా పరిగణిస్తూ బాధిత కుటుంబానికి మొత్తం రూ.3,06,168 చెల్లించాలని ఆదేశించింది. ఉత్తర్వులు అందిన 45 రోజుల్లోగా చెల్లింపులు పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

ఆర్టిఐ
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



# ఎప్పుడూ ఏదో ఒకటి తినాలనిపిస్తుందా? ఈ విషయాలు తెలుసుకుంటే క్రేవింగ్స్‌కు చెక్ పెట్టొచ్చు!

ఆకలి లేకున్నా ఆహారం గురించే ఆలోచించడం ఫుడ్ నాయిస్

ఒత్తిడి, విసుగు, ఒంటరితనం కోరికలను పెంచే అవకాశం

ఆహారాన్ని చూడటం, వాసన కూడా ఫుడ్ తినాలని ప్రేరేపించే ఛాన్స్

కఠినమైన భోజన నియమాల వల్ల పోషకాలు తగ్గి క్రేవింగ్స్ వచ్చే అవకాశం

ప్రొటీన్, ఫైబర్ ఉన్న సమతుల ఆహారం తీసుకుంటో క్రేవింగ్స్ కంట్రోల్



భోజనం చేసిన కొద్దిసేపటికే మళ్లీ ఏదైనా తినాలనిపిస్తోందా? ముఖ్యంగా స్వీట్లు, చిప్స్ వంటి చిరుతిళ్ల గురించి పదేపదే ఆలోచిస్తున్నారా? శారీరకంగా ఆకలి లేకపోయినా ఆహారం తినాలనే ఆలోచనలు వెంటాడటాన్ని 'ఫుడ్ నాయిస్' అంటారు. ఇది వైద్యపరమైన వ్యాధేమీ కాదు. అయితే ఈ అలవాటు ఆహారపు ఎంపికలపై ప్రభావం చూపొచ్చు. దీని వెనుక ఉన్న కారణాలను గుర్తించి.. కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే ఆహారంపై అనవసరమైన ఆలోచనలను తగ్గించుకోవచ్చు.

## ఒత్తిడి.. బోర్ కొట్టడం కూడా కారణాలే!

ఒత్తిడి, ఒంటరితనం, విసుగు, మానసిక అలసట ఉన్నప్పుడు కొందరు ఆహారం ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందాలని చూస్తారు. ఇష్టమైన ఆహారం తినడం వల్ల మెదడులో ఆనందాన్ని కలిగించే రసాయనాల ప్రభావం ఏర్పడుతుంది. దీంతో ఆకలి లేకపోయినా మళ్లీ తినాలనే కోరిక కలగవచ్చు. రుచికరమైన ఆహారాన్ని చూడటం, వాసన పీల్చడం లేదా దాని గురించి ఆలోచించడం కూడా ఈ కోరికను పెంచవచ్చు.

## భోజనం మానేయడం.. నిద్రలేమితోనూ సమస్యే!

బరువు తగ్గాలనే ఉద్దేశంతో భోజనం మానేయడం, అతిగా ఆహార నియంత్రణ పాటించడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందకపోవచ్చు. ముఖ్యంగా ప్రొటీన్, ఫైబర్ తక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఉండకపోవచ్చు. దీంతో తరచూ చిరుతిళ్లు తినాలనే కోరిక కలుగుతుంది. మరోవైపు, తగినంత నిద్ర లేకపోవడం ఆకలిని నియంత్రించే హార్మోన్ల సమతుల్యతను ప్రభావితం చేసి తీపి పదార్థాలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారాలపై ఆసక్తిని పెంచవచ్చు.

## ఫుడ్ నాయిస్‌ను తగ్గించుకోవడం ఎలా?

ఆహారంపై పదేపదే వచ్చే ఆలోచనలను తగ్గించుకోవడానికి బ్యాలెన్స్‌డ్ ఫుడ్ తీసుకోవడం ముఖ్యం. ప్రొటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండే పదార్థాలను భోజనంలో చేర్చుకోవాలి. భోజన సమయాలను వీలైనంత క్రమబద్ధంగా పాటించాలి. ఆకలి వేసినప్పుడు తినకుండా ఉండటం లేదా అతిగా డైటింగ్ చేయడం మంచిది కాదు.ఏదైనా తినాలనిపించినప్పుడు ఒకసారి ఆగి.. నిజంగా ఆకలిగా ఉందా? లేక ఒత్తిడి, విసుగు లేదా అలసట కారణంగా తినాలనిపిస్తోందా? అని ప్రశ్నించుకోవాలి. నెమ్మదిగా తినడం, ఆహారం రుచి మీద దృష్టి పెట్టడం, తగినంత నిద్రపోవడం కూడా ఉపయోగపడతాయి. తరచూ ఆహార ఆలోచనలు వస్తూ రోజువారీ జీవితాన్ని ఇబ్బంది పెడితే వైద్య నిపుణులు లేదా అర్హత కలిగిన పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# ఉదయం 5 గంటలకే లేవలేకపోతున్నారా? అయినా.. ఈ 7 అలవాట్లతో రోజంతా ఉత్సాహం!

రోజును బాగా ప్రారంభించేందుకు ఉదయం 5 గంటలకే లేవాల్సిన అవసరం లేదంటున్న నిపుణులు

నిద్రలేచిన తర్వాత 10-15 నిమిషాలు ఫోన్‌కు దూరంగా ఉండడం మంచిది

ఉదయపు సహజ వెలుతురులో కొద్దిసేపు గడపితే శరీరంలో ఉత్సాహం

టీ, కాఫీలకు ముందు ఒక గ్లాసు నీళ్లు తాగితే హైడ్రేషన్

మీకు నచ్చిన తేలికపాటి వ్యాయామం చేస్తే మేలు

రోజును చక్కగా ప్రారంభించాలంటే తెల్లవారుజామున 5 గంటలకే నిద్రలేవాలని చాలామంది చెబుతుంటారు. లేవగానే వ్యాయామం చేయడం, ధ్యానం చేయడం, పుస్తకాలు చదవడం వంటి అలవాట్లను పాటించాలని సూచిస్తుంటారు. అయితే ప్రతి ఒక్కరికీ ఈ రొటీన్ సరిపోకపోవచ్చు. రాత్రి ఆలస్యంగా పని చేసేవారు, చదువుకునేవారు, చిన్న పిల్లల బాధ్యతలు ఉన్నవారు తగినంత నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలి. కేవలం 5 గంటలకే లేవాలనే లక్ష్యంతో నిద్రను తగ్గించుకోవడం కంటే, ఉదయాన్ని ప్రశాంతంగా ప్రారంభించే అలవాట్లను అలవరచుకోవడం మంచిది.మీ జీవనశైలికి సరిపోయే చిన్న చిన్న మార్పులతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. అందుకోసం ఈ ఏడు అలవాట్లను ప్రయత్నించవచ్చు.

### 1. నిద్రలేవగానే ఫోన్ చూడకండి

కళ్లు తెరవగానే ఫోన్ చేతిలోకి తీసుకోవడం చాలామందికి అలవాటు. నోటిఫికేషన్లు చూడటం, సోషల్ మీడియాలో స్క్రోల్ చేయడం, మెసేజ్‌లకు సమాధానాలు ఇవ్వడంతో ఉదయం మొదలవుతుంది. దీనికి బదులుగా నిద్రలేచిన తర్వాత 10-15 నిమిషాలు ఫోన్‌కు దూరంగా ఉండండి. కాసేపు నడవడం, కిటికీలు తెరవడం లేదా ప్రశాంతంగా కూర్చోవడం ద్వారా రోజును హాయిగా ప్రారంభించవచ్చు.

### 2. ఉదయపు వెలుతురులో కొద్దిసేపు గడపండి

నిద్రలేవగానే కిటికీలు తెరిచి సహజమైన వెలుతురు గదిలోకి వచ్చేలా చూడండి. వీలైతే బాల్కనీలో కొద్దిసేపు గడపండి లేదా బయట చిన్నపాటి నడకకు వెళ్లండి. పగటి వెలుతురు శరీరంలోని నేచురల్ స్లీప్ సైకిల్‌కు తోడ్పడుతుంది. దీనివల్ల చురుకుదనం పెరగవచ్చు.

### 3. టీ, కాఫీల కంటే ముందు నీళ్లు తాగండి

ఉదయం టీ లేదా కాఫీ తాగడం చాలామందికి ఇష్టం. అయితే ముందుగా ఒక గ్లాసు నీళ్లు తాగే అలవాటు చేసుకోండి. రాత్రంతా నిద్రపోయిన తర్వాత శరీరానికి ద్రవాలు అందించడం మంచిది. ఆ తర్వాత మీకు ఇష్టమైన టీ లేదా కాఫీని ఆస్వాదించవచ్చు.



### 4. శరీరానికి నచ్చిన వ్యాయామం చేయండి

ఉదయం వ్యాయామం అంటే జిమ్‌కు వెళ్లడం లేదా కఠినమైన కసరత్తులు చేయడం మాత్రమే కాదు. కొద్దిసేపు స్ట్రెచింగ్ చేయడం, ఇష్టమైన పాటకు డ్యాన్స్ చేయడం, నడవడం వంటి పనులు కూడా శరీరాన్ని చురుగ్గా ఉంచుతాయి. మీకు అనువైన కదలికను ఎంచుకుని క్రమం తప్పకుండా చేయడం ముఖ్యం.

### 5. కడుపు నిండేలా అల్పాహారం తీసుకోండి

ఉదయం సమయం లేదని అల్పాహారాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. ప్రొటీన్లు, పీచు పదార్థాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. ఓట్స్, గుడ్లతో బ్రెడ్, పండ్లతో పెరుగు లేదా పీనట్ బటర్‌తో బ్రెడ్ వంటి సులభమైన ఆహార పదార్థాలను ఎంచుకోవచ్చు.

### 6. రోజులో చేయాల్సిన ముఖ్యమైన పనిని నిర్ణయించుకోండి

చేయాల్సిన పనుల జాబితాను చూడగానే కొన్నిసార్లు ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఉదయాన్నే ఆ రోజు పూర్తి చేయాల్సిన అత్యంత ముఖ్యమైన పనిని గుర్తించండి. ఒక స్పష్టమైన లక్ష్యం ఉండటం వల్ల సమయాన్ని మెరుగ్గా ఉపయోగించుకోవచ్చు. మిగతా పనులను దశలవారీగా పూర్తి చేయడానికి వీలవుతుంది.

### 7. ప్రశాంతంగా గడిపేందుకు ఐదు నిమిషాలు కేటాయించండి

ప్రశాంతత కోసం గంటల తరబడి ధ్యానం చేయాల్సిన అవసరం లేదు. ఉదయం టీ తాగుతూ ఫోన్ చూడకుండా ఉండటం, మొక్కలకు నీళ్లు పోయడం, ఇష్టమైన పాట వినడం లేదా కిటికీ దగ్గర కాసేపు కూర్చోవడం కూడా మంచి అలవాటే. ఈ చిన్న విరామం రోజును హడావుడిగా కాకుండా ప్రశాంతంగా ప్రారంభించేందుకు సహాయపడుతుంది.మొత్తానికి, రోజును బాగా ప్రారంభించడానికి అందరూ ఒకే సమయానికి నిద్రలేవాల్సిన అవసరం లేదు. తగినంత నిద్రపోవడం, శరీరానికి సరిపోయే అలవాట్లను ఎంచుకోవడం, వాటిని క్రమం తప్పకుండా పాటించడం ముఖ్యం. ఇతరుల రొటీన్‌ను అనుకరించడం కంటే మీకు సరిపోయే విధానాన్ని ఎంచుకోవడం మంచిది.

# ఏకాగ్రత తగ్గుతోందా? చిన్న చిన్న అలవాట్లే మెదడుపై ప్రభావం చూపిస్తున్నాయా?

తరచూ మతిమరుపు, ఏకాగ్రత లోపం బ్రెయిన్ ఫాగ్ లక్షణాలు

నిద్రలేమి, ఒత్తిడితో మెదడు పనితీరుపై ప్రభావం

నీటి కొరత, పోషకాల లోపం కూడా కారణాలు

థైరాయిడ్, హార్మోన్ల మార్పులు, కొన్ని మందుల వల్ల కూడా ప్రభావం

క్రమబద్ధమైన నిద్ర, సమతుల ఆహారం, వ్యాయామంతో ప్రయోజనం



ఏదో పని కోసం గదిలోకి వెళ్లి.. అక్కడికి ఎందుకు వచ్చామో మర్చిపోతున్నారా? మాట్లాడుతుండగా తెలిసిన పదాలు కూడా గుర్తుకు రావడం లేదా? చేసే పనిపై దృష్టి పెట్టలేకపోతున్నారా? అప్పుడప్పుడు ఇలా జరగడం సాధారణమే. కానీ తరచూ మతిమరుపు, ఆలోచనల్లో మందగమనం, ఏకాగ్రత లోపం వేధిస్తుంటే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. వైద్య పరిభాషలో ఈ లక్షణాల సముదాయాన్ని 'బ్రెయిన్ ఫాగ్' (మెదడు మొద్దుబారడం) అంటారు. అసలు ఇది ఎందుకు వస్తుంది? మన రోజువారీ అలవాట్లకు దీనికి సంబంధం ఉందా?

## నిద్ర సరిగా లేకపోతే..

రాత్రివేళ ఆలస్యంగా నిద్రపోవడం, మధ్యలో పదేపదే మెలకువ రావడం, నిద్ర వేళలు మారిపోవడం మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా జ్ఞాపకశక్తి తగ్గడం, పనిపై దృష్టి నిలపలేకపోవడం, రోజంతా అలసటగా అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతాయి. నిద్రకు ముందు ఫోన్ ఎక్కువసేపు చూడటం కూడా నిద్రకు ఆటంకం కలిగించవచ్చు.

ఆహారం, నీరు కూడా కీలకమే!

సమయానికి భోజనం చేయకపోవడం, తగినంత నీరు తాగకపోవడం శరీరంలో శక్తి తగ్గడానికి కారణమవుతాయి. విటమిన్ బి12, ఇనుము వంటి పోషకాల లోపం కూడా అలసట, ఏకాగ్రత సమస్యలకు దారితీయవచ్చు. సమతుల ఆహారం తీసుకోవడం, శరీరానికి సరిపడా నీరు అందించడం ముఖ్యం.

## ఒత్తిడితో ఆలోచనలకు బ్రేక్

పని ఒత్తిడి, ఆందోళన ఎక్కువైతే ఒక విషయంపై దృష్టి కేంద్రీకరించడం కష్టమవుతుంది. సమాచారాన్ని గుర్తుంచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం కూడా నెమ్మదించవచ్చు. పనుల మధ్య చిన్న విరామాలు తీసుకోవడం, రోజువారీ పనులను ప్రణాళిక ప్రకారం చేసుకోవడం కొంత ఉపశమనం కలిగించవచ్చు.

ఆరోగ్య సమస్యలూ కారణం కావచ్చు

థైరాయిడ్ సమస్యలు, హార్మోన్లలో మార్పులు, కొన్ని ఇన్ఫెక్షన్లు, కొవిడ్ తర్వాత కొనసాగే లక్షణాలు బ్రెయిన్ ఫాగ్‌కు కారణమవుతాయి. కొన్ని మందుల దుష్ప్రభావాల వల్ల కూడా ఇలాంటి ఇబ్బందులు రావచ్చు. అందుకే దీన్ని కేవలం అలసటగా భావించకూడదు.

## ఎలా బయటపడాలి?

రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, శారీరక శ్రమకు సమయం కేటాయించడం ఉపయోగపడతాయి. పనులను చిన్న భాగాలుగా విభజించుకోవడం, అవసరమైన విషయాలను రాసుకోవడం కూడా ఏకాగ్రతకు తోడ్పడతాయి. అయితే మతిమరుపు, ఆలోచనల్లో మందగమనం తరచూ వస్తున్నా.. రోజువారీ పనులకు ఆటంకం కలిగిస్తున్నా వైద్యులను సంప్రదించాలి. కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవడం ముఖ్యం.

# జిమ్‌కు వెళ్లినప్పుడు ఈ 6 తప్పులు అస్సలు చేయకండి!

మెషిన్లపై వున్నప్పుడు ఫోన్ చూడొద్దు

వాడిన పరికరాలపై చెమట తుడవాలి

అడగనప్పుడు సలహాలు ఇవ్వకండి

బరువులను నిర్లక్ష్యంగా పడేయొద్దు

బరువు తగ్గాలన్నా, కండరాలు పెంచుకోవాలన్నా చాలామంది జిమ్‌కు వెళ్తుంటారు. అక్కడ వ్యాయామం చేయడంతో పాటు కొన్ని పద్ధతులు పాటించడం కూడా చాలా ముఖ్యం. మనం చేసే చిన్న చిన్న పనులు ఇతరులకు ఇబ్బంది కలిగించొచ్చు. జిమ్‌కు వెళ్లేవారు చేయకూడని ఆరు పనులు ఏంటో తెలుసుకుందాం..

### 1. ఫోన్ చూస్తూ ఉండిపోవద్దు

వ్యాయామాల మధ్య కొంతసేపు విశ్రాంతి తీసుకోవడం సహజం. అయితే మెషీన్‌పై కూర్చుని 15 నిమిషాల పాటు ఫోన్ చూస్తూ గడపడం మంచిది కాదు. ముఖ్యంగా జిమ్‌లో రద్దీ ఉన్నప్పుడు ఇతరులు పరికరాల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ఎక్కువసేపు విరామం కావాలంటే పరికరాన్ని వదిలి పక్కకు వెళ్లడం మంచిది.

### 2. చెమటను తుడవకుండా వదిలేయొద్దు

వ్యాయామం చేసేటప్పుడు చెమట పట్టడం సహజం. కానీ బెంచ్, మెషీన్ లేదా మ్యాట్‌పై చెమట అలాగే వదిలేయడం ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుంది. ఉపయోగించిన తర్వాత పరికరాన్ని శుభ్రం చేయాలి. జిమ్‌లో శుభ్రం చేయడానికి అవసరమైన వస్తువులు ఉంటే వాటిని ఉపయోగించాలి.



### 3. అడగకుండా సలహాలు ఇవ్వొద్దు

ఎవరైనా వ్యాయామం సరిగ్గా చేయడం లేదని అనిపించినా వెంటనే సలహాలు ఇవ్వకండి. వారి శరీరం, బరువు, వ్యాయామ పద్ధతిపై అనవసర వ్యాఖ్యలు చేయడం వారిని ఇబ్బందికి గురిచేయొచ్చు. ఎవరైనా సాయం అడిగితే చెప్పండి. వ్యాయామం వల్ల వెంటనే ప్రమాదం జరిగే అవకాశం కనిపిస్తే మాత్రం మర్యాదగా హెచ్చరించండి లేదా ట్రైనర్ దృష్టికి తీసుకెళ్లండి.

### 4. అందరి దృష్టిని ఆకర్షించడానికి వెయిట్స్‌ను పడేయొద్దు

భారీ బరువులతో వ్యాయామం చేసినప్పుడు వాటిని నియంత్రణ లేకుండా నేలపై పడేయడం ప్రమాదకరం. దీనివల్ల పక్కన ఉన్నవారు భయపడొచ్చు. పరికరాలు, నేల దెబ్బతినే అవకాశం కూడా ఉంటుంది. మీ సామర్థ్యానికి తగిన బరువులను ఎంచుకుని, జిమ్ నిబంధనలను పాటించాలి.

### 5. అనుమతి లేకుండా ఇతరులను వీడియో తీయొద్దు

వ్యాయామం చేస్తున్నప్పుడు తమ వీడియోలు తీసుకోవడం కొందరికి అలవాటు. అయితే వెనుక కనిపించే ఇతరుల అనుమతి లేకుండా వారిని వీడియోలో బంధించడం, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టడం సరైన పద్ధతి కాదు. వీడియో తీసుకునేటప్పుడు ఇతరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా చూసుకోవాలి. జిమ్ నిబంధనలను కూడా పాటించాలి.

### 6. జిమ్ అందరిదీ అనే విషయం మర్చిపోవద్దు

జిమ్ ఒకరి సొంత స్థలం కాదు. అందరూ కలిసి ఉపయోగించే ప్రదేశం. అద్దం ముందు నిలబడి ఇతరులకు అడ్డుగా ఉండటం, దారుల్లో బ్యాగులు పెట్టడం, పరికరాల దగ్గర నిలబడి ఎక్కువసేపు మాట్లాడటం వంటివి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తాయి. మనం ఎంత స్థలాన్ని ఆక్రమిస్తున్నామో గమనించాలి. ఇతరులకూ వ్యాయామం చేసుకునే అవకాశం ఇవ్వాలి.జిమ్‌లో మన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఎంత ముఖ్యమో, ఇతరుల సౌకర్యాన్ని గౌరవించడం కూడా అంతే ముఖ్యం. చిన్న చిన్న మర్యాదలు పాటిస్తే అందరికీ వ్యాయామం చేసేందుకు అనువైన వాతావరణం ఉంటుంది.

# సెన్సెక్స్ 1,109 పాయింట్లు జంప్.. ఇన్వెస్టర్లకు రూ.4.5 లక్షల కోట్ల లాభం



ఎఫ్ఐఐల అమ్మకాలు, ముడి చమురు ధరల నేపథ్యంలో అప్రమత్తత అవసరమంటున్న విశ్లేషకులుదేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ 1,109 పాయింట్లు ఎగబాకగా.. నిఫ్టీ 22,700 పాయింట్ల మార్కును దాటింది. ఐటీ షేర్లలో కొనుగోళ్ల జోరు, తక్కువ ధరలకు లభిస్తున్న షేర్లను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడం మార్కెట్లకు ఊతమిచ్చాయి. ఈక్విటీలపై విధిస్తున్న దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ), సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ)పై సమీక్ష జరిగే అవకాశం ఉందన్న అంచనాలు కూడా సెంటిమెంట్‌ను పెంచాయి.మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,109.10 పాయింట్లు (1.54 శాతం) పెరిగి 73,033.78 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 358.60 పాయింట్లు (1.60 శాతం) లాభపడి 22,721.95 వద్ద ముగిసింది. ఇటీవల మార్కెట్లలో చోటుచేసుకున్న ఒడుదొడుకుల తర్వాత ఈ ర్యాలీ ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిచ్చింది. ముఖ్యంగా ఐటీ షేర్లలో భారీ కొనుగోళ్లు సూచీల పెరుగుదలకు దోహదపడ్డాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరగడం విశేషం.నిఫ్టీ-30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. మరోవైపు కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎటర్నల్, మారుతీ, మ్యాక్స్ హెల్త్ షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి.మార్కెట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు ఐటీ షేర్లలో జోరు: నిఫ్టీ ఐటీ సూచీ 5.22 శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు 8.28 శాతం ఎగబాకింది. టీసీఎస్ 6.59 శాతం, టెక్ మహీంద్రా 4.90 శాతం, ఇన్ఫోసిస్ 4.44 శాతం లాభపడ్డాయి. మెరుగైన త్రైమాసిక ఫలితాలు ఐటీ షేర్లపై ఆసక్తిని పెంచాయి.

## పవన్ కల్యాణ్‌తో కూటమి నేతల భేటీ
## స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై సుదీర్ఘ చర్చలు!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి అధికార కూటమి పార్టీలు కసరత్తును వేగవంతం చేశాయి. ఎన్నికల్లో పొత్తులో భాగంగా స్థానాల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై ఎన్డీయే (ఞఞా-జీుఖుంవఖు-దీజీూ) కూటమిలో కీలక చర్చలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసంలో జరిగిన ఈ కీలక సమావేశంలో టీడీపీ, జనసేన అగ్రనేతలు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కీలక నేతలు వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ముఖ్యనేతల మధ్య ప్రాథమిక చర్చలు జరిగాయి. ఏయే జిల్లాలు, నియోజకవర్గాల్లో ఏ పార్టీ తరపున బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలనే అంశంపై సీఎం చంద్రబాబు ప్రాథమిక మార్గదర్శకాలు ఖరారు చేశారు. సీఎం చర్చల అనంతరం, తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో నేతలు సమావేశమై సీట్ల ప్రతిపాదనలు, క్షేత్రస్థాయి సమీకరణాలు, గెలుపు అవకాశాలపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. స్థానిక సంస్థల్లో ఇరు పార్టీల మధ్య ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా సమన్వయంతో పోటీ చేసి విజయం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

## ఇండీ కూటమి నేతలకు రాహుల్ గాంధీ "టీ" పార్టీ..



**న్యూఢిల్లీ,:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నేతలతో కలిసి సుప్రీంకోర్టుకు సోమవారం మార్చ్ నిర్వహించారు. సీఈసీని తొలగించడంతో పాటు ఈసీ నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ హై ఓల్టేజ్ ధర్నా తర్వాతి రోజు మంగళవారం రాహుల్ గాంధీ తన నివాసంలో ప్రతిపక్ష నేతలు, విద్యార్థి సంఘాలు, పౌర సమాజంలోని ప్రతినిధులతో సమావేశమయ్యారు. వీరందరితో "టీ పార్టీ" ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీ ఢిల్లీలోని సునెహ్రా బాగ్‌రోడ్‌లోని తన నివాసంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాలతో పాటు విద్యార్థి సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జరుగుతున్న ఈ ప్రజా ఉద్యమంలో మనమంతా కలిసే ఉన్నాం. ఈ ఉద్యమం నిరంతరం కొనసాగుతుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టుకు సోమవారం జరిగిన మార్చ్‌లో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ, ఆర్జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వి యాదవ్, సీపీఐకి చెందిన డి. రాజా, సీపీఐ(ఎం)కి చెందిన ఎం.ఏ. బేబీ, ఎన్‌సిపి-ఎస్‌పికి నుంచి సుప్రియా సూలేలతో పాటు విద్యార్థి నేత నేహా బోరా పాల్గొన్నారు.

## మాజీ సీఈసీలకు పద్మ అవార్డులపై వివాదం
## కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ,:** సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే అంటూ నిరసన చేపట్టిన కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత పీయూష్ గోయల్ సంచలన ఆరోపణలు చేశారు. గతంలో పని చేసిన సీఈసీలకు కాంగ్రెస్ లంచాలు ఇచ్చిందన్నారు. ప్రతిష్టాత్మక పద్మ అవార్డుల్ని సీఈసీలకు లంచంగా ప్రకటించిందని పీయూష్ విమర్శించారు. అలాగే, వారికి రాజకీయ పదవులు కూడా ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. పీయూష్ గోయల్ మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన ఆరోపణలు చేశారు. సీఈసీలకు, ఈసీలకు కాంగ్రెస్ పదవులు ఇచ్చిందన్నా రు. మాజీ సీఈసీ ఎంఎస్ గిల్.. ఎన్నికల సంఘం నుంచి పార్లమెంట్‌కు, అక్కడినుంచి కేంద్ర మంత్రిగా మారిన సంగతిని గోయల్ వివరించారు. అంతకుముందు సీఈసీగా కొనసాగిన టీఎన్ శేషన్ పదవీకాలం ముగిసిన వెంటనే గుజరాత్ గవర్నర్‌గా నియమించారని గోయల్ ప్రస్తావించారు.

### ప్రజల కోసం నిజాయితీగా పని చేసేలా..

2005లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నవీన్ చావ్లాను ఎన్నికల కమిషనర్‌గా నియమించడంలో సోనియా గాంధీ పాత్ర లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్‌గా ఉన్న చావ్లా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని 2009లో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్. గోపాల స్వామి ఆరోపించిన విషయాన్ని కూడా గోయల్ గుర్తు చేశారు. ఇదే సమయంలో ఇటీవల సీఈసీ రాజీనామా విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శల్ని, ఆయన తీరును పీయూష్ గోయల్ తప్పుబట్టారు. రాహుల్ ప్రవర్తన ద్వంద్వ ప్రమాణాలను సూచి స్తోందని, చిన్న పిల్లాడిలా ఆయన ప్రవర్తన ఉందని విమర్శించారు. ఎన్నికల సంఘానికి తమ ఎన్డీయే ప్రభుత్వం పూర్తి స్వతంత్రంగా పని చేసే స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు ఇవ్వలేదని వివరించారు. చట్టపరమైన నిబంధనల్ని ఉల్లంఘించి, రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నించలేదన్నారు. ప్రజల కోసం నిజాయితీగా పని చేసేలా చూశామని గోయల్ తెలిపారు.

## ఇది ముమ్మాటికీ ప్రభుత్వం తెచ్చిన కరువే.. హరీష్ రావు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఉద్ధృతం చేస్తామని మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువేనన్నారు. ఈ రోజు మంగళవారం సాక్షితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉందని తెలిసినా ప్రభుత్వం మేల్కోలేదని కృష్ణా జలాలను ఒడిసి పట్టుకోవడంలో సీఎం రేవంత్ విఫలమయ్యారని హరీష్ రావు ఆరోపించారు. అదే విధంగా అవినీతిమయమైన పీఎంయూ కేంద్రీకృత టెండర్లను వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే స్థానిక వెండర్ల ద్వారా ప్రభుత్వ హాస్టళ్లకు సరుకులు సరఫరా చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో సరుకుల సరఫరా కోసం తెచ్చిన కేంద్రీకృత పీఎంయూ టెండర్లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు "గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకుని, డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీ ద్వారా స్థానిక వెండర్లకే నిత్యావసర సరుకుల సరఫరా బాధ్యతలు అప్పగించాలి.పాత విధానాన్ని కొనసాగించడం ద్వారా జీవనోపాధి కోల్పోతున్న వేలమంది చిరు వ్యాపార కుటుంబాల భవిష్యత్తును కాపాడటంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన, తాజా సరుకులు అందుతాయి.ప్రభుత్వ పెద్దల కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టి మూడు నెలల్లోనే విఫలమై రద్దయిన విధానాన్ని.. ఎవరి స్వలాభం కోసం తెలంగాణలో రుద్దుతున్నారని ప్రశ్నించారు.

# జెలెన్‌స్కీకి ప్రత్యామ్నాయం..
# ఉక్రెయిన్‌లో అధ్యక్ష రేసులో ఆరుగురు



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్థానంలో కొత్త నాయకుడు రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడుతున్న నేపథ్యంలో.. ఆయనకు ప్రత్యామ్నాయంగా ఎవరెవరు పోటీ పడవచ్చనే చర్చ మొదలైంది. మాజీ సైనికాధికారి, ప్రస్తుతం బ్రిటన్‌లో ఉక్రెయిన్ రాయబారిగా ఉన్న వలెరీ జలుజ్నీ ఈ జాబితాలో ముందున్నారు. సైనిక గూఢచర్య విభాగం మాజీ అధిపతి కిరిలో బుడనోవ్, రక్షణ మంత్రి మైఖైలో ఫెడొరోవ్ కూడా కీలక ప్రత్యామ్నాయాలుగా కనిపిస్తున్నారు. జెలెన్‌స్కీ ఐదేళ్ల అధ్యక్ష పదవీకాలం 2024లో ముగిసినప్పటికీ, రాజ్యాంగ నిబంధనలు, మార్షల్ లా కారణంగా ఆయన యుద్ధకాలంలో పదవిలో కొనసాగుతున్నారు. రష్యాతో నాలుగున్నరేళ్లుగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడంపై ఉక్రెయిన్‌లో భిన్నాభిప్రాయాలున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 60 రోజుల కాల్పుల విరమణకు హామీ ఇస్తే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమని జెలెన్‌స్కీ ప్రతిపాదించారు.

### జలుజ్నీకి ప్రజల్లో ఆదరణ

కీవ్‌కు చెందిన రేటింగ్ గ్రూప్ అక్టోబర్ 8న విడుదల చేసిన సర్వే ప్రకారం.. జలుజ్నీపై 64 శాతం మంది ఉక్రెయిన్ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు. 25 శాతం మంది ఆయనపై అవిశ్వాసం ప్రకటించారు. 2022లో రష్యా దాడుల సమయంలో కీవ్ రక్షణలో, అనంతరం ఎదురుదాడుల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. రష్యా అధీనంలో ఉన్న భూభాగంలో 40 శాతాన్ని ఉక్రెయిన్ తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ఆయన నాయకత్వం వహించారు. అయితే, 2023లో ఎదురుదాడి ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో ఆయనను సైనికాధిపతి పదవి నుంచి తొలగించారు.

### బుడనోవ్, ఫెడొరోవ్ కూడా పోటీలో

బుడనోవ్(40)పై 53 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేయగా, 31 శాతం మంది అవిశ్వాసం ప్రకటించారు. గతంలో సైనిక గూఢచర్య విభాగానికి నాయకత్వం వహించిన ఆయన.. రష్యాపై పలు సాహసోపేత కార్యకలాపాలకు నేతృత్వం వహించారు. ఫెడొరోవ్ (35) మంత్రిగా పనిచేసి, ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందించే వ్యవస్థల అభివృద్ధికి కృషి చేశారు. రక్షణ మంత్రిగా ఆయుధాల కొనుగోళ్లలో పారదర్శకత, డ్రోన్ల వినియోగం పెంపుపై దృష్టి పెట్టారు. ఆయనపై ప్రజల ఆమోదం జూన్‌లో 35 శాతం నుంచి జులైలో 65 శాతానికి పెరిగింది. అయితే, ఎన్నికలు నిర్వహించాలన్న ఆయన వ్యాఖ్యల తర్వాత ఆమోదం 38 శాతానికి తగ్గింది.

### ఇతర నేతల పరిస్థితి ఏమిటి?

ఫెడొరోవ్ స్థానంలో జులైలో రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన యెవెనీ ఖ్మారాపై 29 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేశారు. 16 శాతం మంది అవిశ్వాసం ప్రకటించగా, 43 శాతం మందికి ఆయన ఎవరో తెలియదని సర్వే తెలిపింది. విదేశాంగ మంత్రి ఆంద్రి సిబిహా, మాజీ అధ్యక్షుడు పెట్రో పోరోషెంకోపై విశ్వాసం వ్యక్తం చేసినవారు 24 శాతం చొప్పున ఉన్నారు. అయితే, పోరోషెంకోపై 70 శాతం మంది అవిశ్వాసం ప్రకటించారు. జెలెన్‌స్కీపై 53 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేయగా, 40 శాతం మంది అవిశ్వాసం ప్రకటించారు. 2019 ఎన్నికల్లో ఆయనకు 73 శాతం ఓట్లు వచ్చాయి. ట్రంప్‌తో విభేదాలు, యుద్ధ నిర్వహణ, అవినీతి ఆరోపణలు, ప్రజాభిప్రాయం రానున్న ఎన్నికల్లో కీలకమయ్యే అవకాశముంది. అయితే, ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నది కాల్పుల విరమణ, యుద్ధ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

# తెలంగాణలో విద్యార్థి సంఘాల ఎన్నికలు ఎప్పుడు?

ప్రజాస్వామ్య ప్రక్రియను అర్థం చేసుకోవడం, భిన్నాభిప్రాయాలను గౌరవించడం, నాయకత్వ బాధ్యతను స్వీకరించడం కూడా పౌర విద్యలో భాగమే.. ఈ విలువలను విద్యార్థి దశ నుంచే పెంపొందించాల్సిన అవసరం ఉంది. అందుకే తెలంగాణలో విద్యార్థి సంఘాల ఎన్నికలను తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారనే ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. స్వాతంత్ర్యం అనంతరం అనేక దశాబ్దాల పాటు తెలంగాణలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు జరిగాయి. అయితే కొన్ని విద్యాసంస్థల్లో జరిగిన ఘర్షణలు, హింసాత్మక సంఘటనలను కారణంగా చూపుతూ ఎన్నికలను నిలిపివేశారు. శాంతిభద్రతల పరిరక్షణ అవసరమే అయినప్పటికీ, కొన్ని సంఘటనల ఆధారంగా ఒక ప్రజా స్వామ్య వ్యవస్థను నిరవధికంగా నిలిపివేయడం సమర్థించదగిన పరిష్కారం కాదు.

### కేంద్రీయ వర్సిటీలలో ఎన్నికలు..

దేశంలోని అనేక కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వంటి సంస్థల్లో ఎన్నికలు విద్యార్థులకు తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఈ ఎన్నికలు కేవలం హాస్టల్ వసతులు, మెస్ సమస్యలు, తరగతులు, పరీక్షలు, ఫీజులు లేదా సిలబస్ వంటి అంశాలకే పరిమితం కావు. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, ఆర్థిక అసమానతలు, పౌర హక్కులు, జాతీయ-అంతర్జాతీయ పరిణామాలు వంటి అంశాలపై కూడా మేధోపరమైన చర్చకు అవకాశం కల్పిస్తున్నాయి.

### వర్సిటీ అంటే డిగ్రీలు ఇచ్చే సంస్థ కాదు..

విశ్వవిద్యాలయం కేవలం డిగ్రీలు ఇచ్చే సంస్థ కాదు.. ప్రశ్నించే మనస్తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని, విమర్శనాత్మక ఆలోచనను, సామాజిక బాధ్యతను పెంపొందించే వేదిక. సమాజంలో కులం, మతం, ప్రాంతం, లింగం, వర్గం, ఆర్థిక అసమానతల వంటి ప్రశ్నలు ఉన్నప్పుడు వాటి ప్రభావం విద్యార్థుల జీవితాలపై కూడా ఉంటుంది. వాటిపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించడానికి విద్యార్థి సంఘాలు ఒక ముఖ్యమైన వేదికగా పనిచేయగలవు.



### జేఎన్‌యూ మేధో చర్చా కేంద్రం!

జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థి రాజకీయాలు దేశవ్యాప్తంగా మేధో చర్చకు కేంద్రంగా నిలిచిన సందర్భాలు అనేకం. అక్కడి నుంచి వచ్చిన చర్చలు విశ్వవిద్యాలయ గోడలను దాటి జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాయి. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కూడా విద్యార్థి సంఘాల ఎన్నికలు సామాజిక న్యాయం, అంబేద్కర్ భావజాలం, వామపక్ష ఆలోచనలు, విద్యార్థుల హక్కులు వంటి అంశాలను ప్రజా చర్చలోకి తీసుకొచ్చాయి. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి రాజకీయాలు ప్రజాస్వామ్య సంస్కృతిలో భాగంగా కొనసాగుతున్నాయి. కేవలం ఎన్నికల్లో ఘర్షణలు జరుగుతున్నాయనే కారణంతో ఎన్నికలనే రద్దు చేయడం కంటే, ఘర్షణలకు కారణమయ్యే అంశాలను నియంత్రించడం సరైన మార్గం. ప్రజాస్వామ్యాన్ని నిలిపివేయడం కంటే దాన్ని క్రమబద్ధీకరించడం ఉత్తమ మార్గం.

### ముఖ్యమంత్రిపై గురుతర బాధ్యత!

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ విషయంలో ప్రత్యేకమైన చారిత్రక బాధ్యత ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్న పలువురు నాయకులు విద్యార్థి ఉద్యమాల నేపథ్యం నుంచి వచ్చినవారే. మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి నాయకుల రాజకీయ ప్రస్థానం విద్యార్థి రాజకీయాలతో ముడిపడి ఉంది. ఒకప్పుడు విద్యార్థి సంఘాల ఎన్నికలను నిలిపివేసిన నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వాలకు సంబంధం ఉన్నందున, వాటిని పునరుద్ధరించే విషయంలోనూ ప్రస్తుత ప్రభుత్వంపై నైతిక బాధ్యత ఉంది. రేపటి భారతదేశానికి కావాల్సిన నాయకత్వం కేవలం రాజకీయ పార్టీల కార్యాలయాల్లో తయారు కాదు. అది తరగతి గదుల్లో, చర్చా వేదికల్లో, ప్రజా ఉద్యమాల్లో, ఎన్నికల అనుభవాల్లో రూపుదిద్దుకుంటుంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేయాలి. విద్యార్థులను కేవలం ఓటర్లుగా కాకుండా రేపటి ప్రజాస్వామ్య నాయకులుగా చూడాలి. ఈ ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చే సమాధానం తెలంగాణ ఉన్నత విద్యారంగం భవిష్యత్తుకు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజాస్వామ్య సంస్కృతికి కూడా ఒక ముఖ్యమైన సందేశం అవుతుంది.

# అమెరికా ఫస్ట్.. భారతీయ టెక్కీలకు గ్రీన్‌కార్డ్ గండం!



అమెరికా కలలకు ఒక తాత్కాలిక బ్రేక్ పడింది. ప్రపంచ ఐటీ రంగాన్ని శాసిస్తున్న ఎనిమిది దిగ్గజ కంపెనీలను పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ (పీఈఆర్ఎం) ప్రక్రియ నుండి అమెరికా కార్మిక శాఖ సస్పెండ్ చేయడం కేవలం పరిపాలనాపర మైన నిర్ణయం మాత్రమే కాదు.. ఇది వాషింగ్టన్ వేదికగా సాగుతున్న పక్కా రాజకీయ, ఆర్థిక వ్యూహం. ఒకవైపు గ్రీన్ కార్డ్ కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తున్న భారతీయ టెక్కీలకు ఇది శూలమైతే, మరోవైపు తమ దేశ పౌరుల ప్రయోజనాలే పరమావధిగా భావించే పాలకులకు బలమైన రాజకీయ అస్త్రం. ఈ నిర్ణయం వెనుక కేవలం వలస నిబంధనల ఉల్లంఘనల ఆరోపణలే ఉన్నాయా? అమెరికా పౌరుల ఉద్యోగావకాశాలను కాపాడాలన్న లక్ష్యంతో ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న 'అమెరికా ఫస్ట్' విధానం ఇందులో ఎంత కీలక పాత్ర పోషిస్తోంది? కంపెనీల వ్యాపార ప్రయోజనాలు, స్థానికుల ఉపాధి, విదేశీ నిపుణుల భవిష్యత్తు మధ్య సాగుతున్న ఈ పరిణామాలు గ్రీన్‌కార్డ్ ఆశలపై ఎలాంటి ప్రభావం చూపనున్నాయి? అమెరికా నిర్ణయం వెనుక ఉన్న రాజకీయ, ఆర్థిక కోణాలు.. భారతీయ టెక్కీలు ఎదుర్కోబోయే సవాళ్లు..

### కంపెనీల లొసుగులు.. నిబంధనల ఉల్లంఘన..

పీఈఆర్ఎం నిబంధనల ప్రకారం అమెరికాలో ఒక విదేశీయుడికి గ్రీన్ కార్డ్ స్పాన్సర్ చేయాలంటే, 'సదరు ఉద్యోగానికి సరిపడా అర్హత గల స్థానిక అమెరికన్ పౌరు డెవరూ లభించలేదు' అని కంపెనీలు నిరూపించాల్సి ఉంటుంది. కానీ గత కొన్నేళ్లుగా ఐటీ కంపెనీలు ఈ నిబంధనను కేవలం కాగితాలకే పరిమితం చేశాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేరుగా ఎత్తిచూపినట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ ఒకే ఏడాది 6,000 మంది స్థానిక అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించి, అదే సమ యంలో 6,000 పైగా హెచ్-1బీ వీసాలు, 3,600 పైగా పీఈఆర్ఎం దరఖాస్తులను సమర్పించడం తీవ్ర అనుమానాలకు తావిచ్చింది. ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పుడు స్థానికులను కాదని, తక్కువ వేతనాలకే లభిస్తారనో లేక గ్రీన్ కార్డ్ ఆశ చూపి ఎక్కువ గంటలు పనిచేయించుకోవచ్చనో విదేశీయుల వైపు మొగ్గు చూపడం కంపెనీలు చేసిన అతి పెద్ద తప్పిదం. స్థానిక ప్రతిభను విస్మరించి, వలస చట్టాల్లోని లొసుగులను వ్యాపార లాభాల కోసం వాడుకోవడమే నేడు ఈ తీవ్ర చర్యలకు కారణమైంది.

### 'అమెరికా ఫస్ట్'.. వారి కోణంలో సమర్థనీయమే!

భారతీయులుగా మనకు ట్రంప్ సర్కార్ నిర్ణయం కఠినంగా, కాస్త పక్షపాతంగా అనిపించవచ్చు.. కానీ, ఒక దేశ పాలకుల దృక్కోణం నుంచి చూస్తే వారు చేస్తున్నది నూటికి నూరు పాళ్లు సమర్థించదగినదే. ఏ దేశ ప్రభుత్వానికైనా మొదటి ప్రాధాన్యత తమ సొంత పౌరుల ఆర్థిక భద్రత, ఉద్యోగావకాశాలను కాపాడటమే. స్థానిక అమెరికన్లు నిరుద్యోగులుగా మారుతుంటే, విదేశీ కార్మికులకు పెద్దపీట వేయడాన్ని ఏ ప్రభుత్వమూ చూస్తూ ఊరుకోదు. 'అమెరికా ఫస్ట్' అనే నినాదం మనకు ఇబ్బందికరమైనా, అమెరికా ప్రజల పట్ల అక్కడి పాలకులకున్న జవాబుదారీతనానికి అది నిదర్శనం. మన దేశంలోనూ స్థానిక ఉద్యో గాలు స్థానికులకే ఇవ్వాలనే డిమాండ్లు వచ్చినప్పుడు మన ప్రభుత్వాలూ ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటాయి. రాబో యే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్-జేడీ వాన్స్ ద్వయం తమ ఓటు బ్యాంకును భద్రపరుచుకునే ప్రయత్నం లో భాగంగానే ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.. మైక్రో సాఫ్ట్ వంటి గ్లోబల్ దిగ్గజాలనే తాము కట్టడి చేయగలమని ఓటర్లకు బలమైన సంకేతాన్ని పంపారు.

### వీసా నుంచి గ్రీన్ కార్డ్ దాకా..

అమెరికా ఐటీ ఉద్యోగాల చుట్టూ తిరిగే సాంకేతిక పదా ల క్రమాన్ని గమనిస్తే... విదేశీ నిపుణులను తాత్కాలికంగా రప్పించుకునేందుకు కంపెనీలు ఉపయోగించే ప్రాథమిక మార్గం హెచ్-1బీ వీసా. దీని ద్వారా గరిష్టంగా ఆరేళ్ల పా టు అమెరికాలో పనిచేసుకునే వీలుంటుంది. ఇక భారత్ లోని ప్రధాన కార్యాలయాల్లో పనిచేసే మేనేజర్లు, కీలక సాంకేతిక నిపుణులను అమెరికా శాఖలకు బదిలీ చేసేం దుకు ఎల్-1 వీసాలను ఉపయోగిస్తారు. అయితే ఇలా తాత్కాలిక వీసాలపై వెళ్లిన వారు అక్కడ శాశ్వతంగా ఉండిపోవడానికి దరఖాస్తు చేసుకునే మొదటి మెట్టే 'పీఈఆర్ఎం'. "ఈ ఉద్యోగానికి తగిన స్థానిక పౌరుడు దొరకలేదని" అమెరికా కార్మిక శాఖ ధ్రువీకరించిన తర్వాతే కంపెనీలు వలస శాఖకు 'ఐ-140' పిటిషన్ దాఖలు చేస్తాయి. ఇది ఆమోదం పొందితేనే హెచ్-1బీ ఆరేళ్ల గడువు ముగిసినా గ్రీన్ కార్డ్ వచ్చే వరకు లీగల్‌గా కొనసాగే వెసులుబాటు దక్కుతుంది. చివరగా లభించే 'గ్రీన్ కార్డ్'తో అక్కడి శాశ్వత నివాస హక్కు ఖరా రవుతుంది. ప్రస్తుత నిర్ణయంతో ఆ మొదటి మెట్టయిన పర్మ్ ఆగిపోవడమే సంక్షోభానికి మూలం.

### తెలుగు టెక్కీల గుండెల్లో రైళ్లు..

ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వేలాది ఐటీ కుటుంబాల్లో తీవ్ర గుబులు మొదలైంది. అమెరికాలోని భారతీయ టెక్కీలలో అత్యధిక శాతం తెలుగు వారే. నిషేధానికి గురైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి ఎనిమిది సంస్థల్లో వేలాది మంది తెలుగు వారు హెచ్-1బీ వీసాలపై పనిచేస్తున్నారు. హెచ్-1బీ గరిష్ట గడువు ఆరేళ్లు ముగింపునకు చేరుకుని, ఇంకా 'పర్మ్' లేదా 'ఐ-140' క్లియర్ కాని ఉద్యోగులు తీవ్ర అనిశ్చితిలో పడ్డారు.. వారు అమెరికాలో కొనసాగాలంటే నిషేధం లేని ఇతర కంపెనీల్లోకి మారాల్సి వస్తుంది. అయితే ప్రస్తుత వీసాలు రద్దు కాలేదు, గ్రీన్ కార్డు మొదటి అడుగైన 'పీఈఆర్ఎం' మాత్రమే ఆగిందని గుర్తించాలి.

### కోర్టుల బాటలో దిగ్గజాలు?

ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ ఐటీ కంపెనీలు న్యాయ స్థానాలను ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి. గతంలోనూ ట్రంప్ ప్రభుత్వ ఆంక్షలను కంపెనీలు న్యాయపోరాటం ద్వారా అధిగమించాయి. మరోవైపు ఐటీ సంస్థలు ఇకపై భారత్ వంటి దేశాల్లోనే ప్రాజెక్టులను ఉంచే 'ఆఫ్‌షోరింగ్' విధానాన్ని పెంచడం లేదా అమెరికాలోనే స్థానికులను ఎక్కువ వేతనాలకు నియమించుకోవాల్సి వస్తుంది. తాత్కాలికంగా టెక్కీల్లో ఆందోళన రేపినప్పటికీ, ఇది గ్లోబల్ ఐటీ రంగానికి ఒక గట్టి హెచ్చరిక. వలస చట్టాలను వ్యాపార లాభాల కోసం వాడుకునే రోజులు చెల్లాయని, వ్యాపార సామ్రా జ్యాల లాభాల కంటే దేశ ప్రజల హక్కులే సర్వోన్నతమని అమెరికా పాలకులు మరోసారి నిరూపించారు.

# ఏఐ ఫొటోలు చూస్తే 'అది నేనేనా?' అనిపిస్తుంది

**: నటి శ్రియ ఆవేదన**



ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన నటి శ్రియ

అసభ్యకరమైన ఫొటోలు చూసినప్పుడు చాలా బాధగా ఉంటుందన్న శ్రియ

ఏఐ టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడాలని సూచన

పరిశ్రమలో తెర వెనుక మహిళల భాగస్వామ్యం పెరగాలని అభిప్రాయం

25 ఏళ్ల సినీ ప్రయాణంలో వచ్చిన మార్పులను గుర్తు చేసుకున్న నటి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ దుర్వినియోగంపై, ముఖ్యంగా డీప్‌ఫేక్, మార్ఫింగ్ ఫొటోలపై సీనియర్ నటి శ్రియ శరణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫొటోలను అసభ్యంగా మార్ఫింగ్ చేస్తున్నారని, వాటిని చూసినప్పుడు 'అసలు అక్కడ ఉన్నది నేనేనా?' అనే సందేహం, ఆవేదన కలుగుతాయని ఆమె అన్నారు. కొన్నిసార్లు తన శరీరాకృతిని అసహ్యంగా మార్చేస్తున్నారని, ఒంటిపై ఉన్న దుస్తులను తొలగించి చిత్రీకరిస్తున్నారని శ్రియ వాపోయారు. ఇది కొందరికి నవ్వులాటగా అనిపించవచ్చని, కానీ తనకు మాత్రం ఎంతో బాధ కలిగిస్తుందని చెప్పారు. గతంలో తాను కూడా ఇలాంటి మార్ఫింగ్ ఫొటోల బారిన పడ్డానని గుర్తు చేసుకున్నారు.

ఏఐ టెక్నాలజీకి ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దానిని బాధ్యత లేకుండా వాడితే తీవ్రమైన ప్రమాదాలు తప్పవని, ఇలాంటి సాంకేతిక సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తన 25 ఏళ్ల సుదీర్ఘ సినీ ప్రయాణాన్ని కూడా శ్రియ గుర్తు చేసుకున్నారు. 2001లో 'ఇష్టం' సినిమాతో కెరీర్ ప్రారంభించినప్పటి రోజులను తలుచుకున్నారు. అప్పట్లో కారవాన్లు ఉండేవి కావని, చెట్ల కింద కూర్చుని భోజనం చేస్తూ పుస్తకాలు, సంగీతం గురించి మాట్లాడుకునేవాళ్లమని చెప్పారు. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇయర్‌ఫోన్లతో తమ సొంత ప్రపంచంలో ఉంటున్నారని, కథలు చెప్పే విధానం కూడా పూర్తిగా మారిపోయిందని తెలిపారు. పరిశ్రమలో మహిళల పాత్రపై కూడా ఆమె తన అభిప్రాయాలను పంచుకున్నారు. నటీమణులుగా తెరపై కనిపించడం కంటే, తెర వెనుక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో మహిళలు ఉండటం ఎంతో అవసరమని ఆమె నొక్కి చెప్పారు. కథల ఎంపిక, పెట్టుబడుల వంటి కీలక అంశాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. కేవలం మహిళా ప్రాధాన్య చిత్రాలు తీసి, తెర వెనుక కీలక పనులన్నీ పురుషులే చేస్తే దాన్ని మహిళా చిత్రం అని ఎలా అంటామని ప్రశ్నించారు. పరిశ్రమలో మార్పు ఇప్పుడిప్పుడే మొదలైందని, ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు.



# 'సలార్ 2'పై బిగ్ అప్డేట్.. అదే టైమ్‌లో రిలీజ్ కన్‌ఫర్మ్!







ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'సలార్ 2: శౌర్యాంగపర్వం'. మొదటి భాగం 'సలార్: పార్ట్ 1 - సీజ్‌ఫైర్' థియేటర్లలో తెచ్చిన తుఫాన్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సీక్వెల్ షూటింగ్ రిలీజ్ కి సంబంధించి, ఒక సాలిడ్ అప్డేట్ బయటకు వచ్చింది. ఈ వార్తతో ప్రభాస్ అభిమానుల్లో ఒక్కసారిగా పండగ వాతావరణం నెలకొంది. మరి ఆ అప్డేట్ పైన మనము ఓ లుక్ వేద్దాం.. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న 'సలార్ 2' షూటింగ్ ఇప్పటికే కొంత భాగం పూర్తయింది. మిగతా చిత్రీకరణను వచ్చే ఏడాదిలోనే అంటే 2027లో పూర్తి చేయాలని మేకర్స్ గట్టిగా డిసైడ్ అయ్యారు. ఇక ఖాన్సార్ సామ్రాజ్యంలో దేవ, వరదరాజ మన్నార్ ల మధ్య రాబోయే అసలైన యుద్ధం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ తాజా క్లారిటీతో సినిమాపై మరింత హైప్ పెరిగింది. ఎన్టీఆర్ సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీ: ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలసి 'డ్రాగన్' సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా, 2027 ప్రారంభం నాటికే దీన్ని పూర్తి చేయాలని నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమా పనులు ముగియగానే ప్రశాంత్ నీల్ తన దృష్టినంతా పూర్తిగా 'సలార్ 2' పైనే పెట్టనున్నారు. వరుస ప్రాజెక్టులతో ప్రభాస్ హడావిడి: మరోవైపు ప్రభాస్ కూడా తన చేతిలో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఫౌజీ' చిత్రం ముగింపు దశకు చేరుకుంది. అలాగే 'స్పిరిట్', 'కల్కి 2' చిత్రాల షూటింగ్‌లు కూడా రీసెంట్‌గానే మొదలయ్యాయి. ప్రశాంత్ నీల్ వచ్చేలోగా ప్రభాస్ తన 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్ ఒక కొలిక్కి తీసుకురానున్నారు.

# నా జీవితంలో చేసిన అతిపెద్ద ప్రయోగం అదే.. ఆసక్తికర విషయాలు చెప్పిన రాజమౌళి

తనకు అత్యంత సంతృప్తినిచ్చిన సినిమా 'ఈగ' అని రాజమౌళి వ్యాఖ్య

తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన చిత్రం కూడా అదేనని వెల్లడి

'ఈగ' తన కెరీర్‌లో చేసిన అతిపెద్ద ప్రయోగమని స్పష్టీకరణ

తన కెరీర్‌ను 'ఈగ'కు ముందు, తర్వాత అని చూస్తానన్న జక్కన్న

భవిష్యత్తులో ఎన్ని సినిమాలు తీసినా 'ఈగ' ప్రత్యేకమేనని వ్యాఖ్య





దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి కెరీర్‌లో 'బాహుబలి'కి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమాతో ఆయన పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సంపాదించగా, 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. అయితే తనకు అత్యంత సంతృప్తినిచ్చిన సినిమా మాత్రం 'బాహుబలి' కాదని రాజమౌళి వెల్లడించారు. తనలో నిజమైన ఆత్మవిశ్వాసాన్ని నింపిన చిత్రం 'ఈగ' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సూపర్‌స్టార్ మహేశ్ బాబుతో కలిసి రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఈ నేపథ్యంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌తో మాట్లాడిన ఆయన తన సినీ ప్రయాణానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. ప్రేక్షకులు తన కెరీర్‌ను 'బాహుబలి'కి ముందు, తర్వాత అని విభజించి చూస్తారని, కానీ తన దృష్టిలో మాత్రం 'ఈగ'కు ముందు, తర్వాత అనే విభజన ఉంటుందని తెలిపారు. 'ఈగ' తన కెరీర్‌లో చేసిన అతిపెద్ద ప్రయోగమని రాజమౌళి చెప్పారు. ఒక ఈగను ప్రధాన పాత్రగా తీసుకుని, దాని చుట్టూ భావోద్వేగాలతో కూడిన కథను నడిపించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని వివరించారు. ఆ సినిమా తనకు అందించిన సంతృప్తి మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎన్ని సినిమాలు తీసినా 'ఈగ' తనకు ఎప్పటికీ ప్రత్యేకంగానే ఉంటుందని స్పష్టం చేశారు. రాజమౌళి వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. భారీ స్థాయి చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు, తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిన సినిమాగా 'ఈగ'ను పేర్కొనడం విశేషం. మరోవైపు మహేశ్ బాబుతో రూపొందిస్తున్న 'వారణాసి'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రాశి ఖన్నా స్టన్నింగ్ లుక్స్.. సోషల్ మీడియాలో క్రేజీ ఫొటోలు





టాలీవుడ్ అందాల భామ రాశి ఖన్నా సరికొత్త గ్లామరస్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆమె అద్భుతమైన అందాలు, స్టైలిష్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. వింటేజ్, వింటర్-చిక్ శైలిలో ఆమె పంచుకున్న ఈ లేటెస్ట్ పిక్స్ ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రాశి ఖన్నా గ్లామర్, ఆమె ఫ్యాషన్ సెన్స్ చూసి నెటిజన్లు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తూ ఈ ఫొటోలను తెగ ట్రెండ్ చేస్తున్నారు. 5 అదిరిపోయే డ్రెస్సింగ్ స్టైల్ : ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో రాశి ఖన్నా ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భుజాలపై నుండి జారిపడేలా డిజైన్ చేసిన ఎరుపు రంగు శాలువాను టాప్‌లా స్టైల్ చేయగా, దానికి మ్యాచింగ్‌గా హై-వేస్ట్ బ్లాక్ అండ్ వైట్ ప్లీటెడ్ చెకర్డ్ మిడ్డీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ కలర్ కాంబినేషన్ ఆమెకు వింటాజ్ లుక్‌తో పాటు రాయల్ ఎలిగెన్స్ తెచ్చిపెట్టింది. అలరిస్తున్న మేకప్, హెయిర్ స్టైల్: సాఫ్ట్ వేవీ హెయిర్, వార్మ్ బ్రాంజ్ మేకప్, ఫ్లష్ నూడ్ లిప్‌స్టిక్‌తో రాశి చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. కెమెరా వైపు ఆమె చూస్తున్న తీరు, చూపులతోనే మాయ చేసేలా ఉంది. ఇక సౌత్ నుంచి నార్త్ వరకు అన్ని భాషల ప్రేక్షకులను తన నటనతో, అందంతో మెప్పిస్తున్న రాశి ఖన్నా, ఫ్యాషన్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం రాశి ఖన్నా కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లలో ఆమె వరుసగా పెద్ద సినిమాల్లో నటిస్తున్నారు. రాశి ఖన్నా తమిళంలో 'అగత్య', తెలుగులో 'తెలుసు కదా' అలాగే వార్ డ్రామా '120 బహదూర్' సినిమాల్లో నటించి మెప్పించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఉస్తాద్ భగత్ సింగ్'లో కూడా నటించారు. ఇక రజనీకాంత్‌తో 'ధర్మన్' మూవీలో నటిస్తూ భారీ ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకున్నారు. గతంలో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి నటించి మంచి విజయం సాధించిన 'ఫర్జీ' సిరీస్‌కు సీక్వెల్‌గా రాబోతున్న 'ఫర్జీ 2' షూటింగ్‌లో తాజాగా ఆమె పాల్గొంటున్నారు. ఇందులో ఆమె 'మేఘా వ్యాస్' అనే పాత్రలో మరోసారి మెప్పించనున్నారు. ఈ విషయాన్ని రాశి స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఇటీవల వెల్లడించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్లామరస్ ఫొటోషూట్‌లతో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, మరోవైపు వైవిధ్యమైన సినిమాలతో దూసుకుపోతున్న రాశి ఖన్నా, రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# డిలే భారాన్ని సంక్రాంతి మోయగలదా



సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు' సినిమాను ఇంకా ఎంత కాలం సాగదీస్తారు అనే టాక్ అయితే ఉంది. మొదట్లో ఈ మూవీని 2025 సెప్టెంబర్ 25న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఆ డేట్ వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ లో ఒక అప్డేట్ ఇస్తూ 2026 డిసెంబర్ లో థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పారు. కట్ చేస్తే ఇప్పుడు ఏకంగా 2027 జనవరి 12కి వాయిదా వేశారు. ఫైనల్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు. పండగ సీజన్ దొరకడం పెద్ద ప్లస్ పాయింట్ అయినా, ఇన్నాళ్ల డిలేని సంక్రాంతి అడ్వాంటేజ్ ఒక్కటే బ్యాలెన్స్ చేయగలదా అనే డౌట్ వస్తుంది. వచ్చే ఏడాది సంక్రాంతి రేసు ఇప్పటికే టైట్ అయిపోయింది. జనవరి 8న మహాకాళి థియేటర్లలోకి వస్తుంటే, శర్వానంద్ శ్రీను వైట్ల కాంబోలో తెరకెక్కిన జార్జ్ క్రిష్ జనవరి 14న రాబోతోంది. నాగార్జున కూడా సడన్ సర్ ప్రైజ్ ఇవ్వచ్చు. వీటికి తోడు వెంకటేష్ కళ్యాణ్ రామ్ లతో అనిల్ రావిపూడి చేస్తున్న మల్టీస్టారర్ సినిమా కూడా పండగనే టార్గెట్ చేసింది. రిలీజ్ టైమ్ కి వీటిలో ఎన్ని సినిమాలు రేసులో నిలబడతాయో ఇప్పుడే చెప్పలేం కానీ, బాక్సాఫీస్ దగ్గర మాత్రం గట్టి ఫైట్ తప్పదనే విషయం క్లియర్ గా తెలుస్తోంది. సంబరాల ఏటిగట్టు టీమ్ కు ఉన్న అసలు సమస్య రిలీజ్ డేట్ ఒక్కటే కాదు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, క్యారెక్టర్ పోస్టర్లు ఎప్పుడో బయటకు వచ్చేశాయి. మధ్యలో ఇలా పదే పదే రిలీజ్ వాయిదా పడుతూ వస్తుంటే జనాల్లో ఆటోమేటిక్ గా ఆసక్తి తగ్గిపోతుంది. జనవరి వచ్చేసరికి ఇది ఎప్పటినుంచో నానుతున్న సినిమా అనే ఫీలింగ్ రాకుండా చూసుకోవాలి. ఇప్పుడే చూడాల్సిన ఫ్రెష్ మూవీ అనే వైబ్స్ క్రియేట్ చేయాలి. దానికి తగ్గట్టుగానే మేకర్స్ ప్రమోషనల్ కంటెంట్ ను చాలా కొత్తగా డిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. పండగ సీజన్ అనగానే బిజినెస్ పరంగా రేట్లు పెంచి అమ్ముకునే ఆస్కారం ఉంటుంది. అయితే ఇప్పటికే చాలా డిలే అయిన ప్రాజెక్ట్ కావడంతో, సంక్రాంతి పేరు చెప్పి థియేట్రికల్ టార్గెట్ ను అమాంతం పెంచేస్తే అసలుకే మోసం వస్తుంది. ఒకేసారి ఐదారు సినిమాలు థియేటర్లలో ఉన్నప్పుడు కచ్చితంగా స్క్రీన్స్ పంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటప్పుడు సినిమా టాక్ కాస్త అటూ ఇటూగా ఉన్నా కలెక్షన్స్ రికవర్ చేసుకోవడానికి టైమ్ దొరకదు. కాబట్టి రేట్ల విషయంలో మేకర్స్ జాగ్రత్తగా అడుగులు వేయాలి. వరుస సెలవులు ఉండటం, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కట్టడం వల్ల మంచి టాక్ వస్తే రెండో రోజు నుంచే కలెక్షన్స్ పికప్ అవుతాయి. ఈ సినిమా కోసం సాయి దుర్గా తేజ్ తన లుక్, ఫిజిక్ ను పూర్తిగా మార్చేశాడు. ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్ లాంటి స్ట్రాంగ్ కాస్టింగ్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఉంది. కాబట్టి సినిమాలో కంటెంట్ పరంగా కావాల్సినంత స్టఫ్ ఉందనే చెప్పాలి.

# నిధి అగర్వాల్ కొత్త సినిమా.. ఈసారి ఏకంగా మైథలాజికల్ థ్రిల్లర్!



వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న సినిమా

నిధి పుట్టినరోజున ప్రారంభమైన చిత్రీకరణ

సినిమాకు శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం

హీరోయిన్ ప్రధానంగా సాగే కథ





హీరోయిన్ నిధి అగర్వాల్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసారి ఆమె ఓ విభిన్న కథతో అలరించనున్నట్లు తెలుస్తోంది. నిధి తదుపరి చిత్రం మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుందని సినీ వర్గాల సమాచారం. హీరోయిన్ ప్రధానంగా సాగే ఈ కథలో ఆమె ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆ సంస్థకు తొలి ప్రొడక్షన్. సునీత్ పడోల్కర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తంత్ర' ఫేమ్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. నిధి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అదే రోజు చిత్రీకరణ కూడా మొదలైంది. సినిమా ప్రారంభోత్సవంలో పి. అశోక్, పి. రేణుక తొలి షాట్‌కు కెమెరా స్విచాన్ చేశారు. నిధి అగర్వాల్ చిత్రబృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొంది. ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్', పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' చిత్రాల్లో నిధి నటనకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సినిమా ప్రారంభం సందర్భంగా మేకర్స్ నిధి ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. అందులో ఆమె ఒక చేతిలో దీపం పట్టుకుని.. మరో చేతితో దానికి రక్షణగా నిలిచినట్లు కనిపిస్తోంది. వెనుక భాగంలో అనేక చేతులతో ఉన్న దేవత ఆకారం కనిపిస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి హీరోయిన్ చుట్టూ తిరిగేలా బలమైన కథను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS, H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016